# కరీంనగర్ వార్త

శుక్రవారం 25, నవంబర్ 2022 | 16 పేజీలు


## భూ సంబంధిత దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

రాష్ట్ర సిఎస్ సోమేష్ కుమార్




2లో...

# మిల్లర్ల మాయాజాలం

- ప్రభుత్వ ధాన్యం పక్కదారులు
- ఈ ఏడాది 20 శాతమే మిల్లింగ్
- నాసిరకం బియ్యంతో సర్కారుకు మస్కా
- తగళ్ళపల్లి లారీ యాక్సిడెంట్‌తో బండారం బట్టబయలు





**సిరిసిల్ల, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఏర్పడ్డాక రైస్ మిల్లులు దేశంలో, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పరిశ్రమలు ఏర్పడుతున్నాయి. దీంతో చాలా మంది బీహార్ కార్మికులకు ఉపాధి కలుగుతుంది. విద్యుత్ ఖర్చు ఉండదు. పూర్తి స్థాయి కార్మికులతో పనిలేదు. అన్నదాతల నుంచి వచ్చిన ధాన్యాన్ని మిల్లింగ్ చేయకుండానే మిల్లర్లు అమ్మేస్తున్నారు. సీఎంఆర్ కోసం అడ్డదారిలో పిడిఎస్ బియ్యం తీసుకొస్తున్నారు. రేషన్ దుకాణాలకు వచ్చిన పేదల బియ్యాన్ని లబ్దిదారులకు చేరకుండానే కొన్ని రైస్ మిల్లులు అక్కడి నుండి మిల్లుల గోదాముకు చేరుతుంది. కొన్ని చౌక దుకాణాల నుంచి సైతం రాయితీ బియ్యం వ్యాపారుల ద్వారా ఇతర జిల్లాలకు చేరుతుంది. కోనరావుపేట మండలం కొలనూరులో గల ఒక రైస్ మిల్లులో ప్రభుత్వ అధికారులు సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించారు.

2 లో..



2 లో..

## సెస్ డైరెక్టర్ స్థానాల పెంపునకు
# హైకోర్టు ఆమోదం

- 11 డైరెక్టర్ స్థానాల నుంచి 15 స్థానాలకు పెంపు
- యథావిధిగా కొనసాగనున్న ఎన్నికల ప్రక్రియ
- డిసెంబర్ 4న రిజర్వేషన్ల ప్రకటన
- మొత్తం 85,128 ఓటర్లు

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) డైరెక్టర్ల స్థానాల పెంపుకు ఎట్టకేలకు హైకోర్టు ఆమోదం తెలిపింది. దీంతో కొత్త మండలాలకు సెస్ ఎన్నికలు జరుగునుండడంతో నాయకులు ఊత్సాహంగా ఉన్నారు. ఎన్నికల ప్రక్రియ కొనసాగిస్తునే 11 డైరెక్టర్‌ల స్థానాల నుంచి 15 స్థానాలకు పెంచుతూ ఎన్నికలు నిర్వహించాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. సెస్ ఎన్నికల్లో తమకు ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పించాలని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆధ్వర్యంలో వీర్నపల్లి, రుద్రంగి, తంగళపల్లి, వేములవాడ అర్బన్ మండలాల నాయకులు మంత్రి కేటీఆర్‌ను కలిశారు. మంత్రి కేటీఆర్ సూచనతో న్యాయ నిపుణుల సలహ మేరకు మాజీ ఎంపి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో హైకోర్టును ఆశ్రయించడంతో వినియోగదారుల అభ్యర్థనతో డైరెక్టర్ స్థానాల పెంపుకు హైకోర్టు ఆమోదం తెలిపింది.

## అవినీతి తిమింగలాలకు అడ్డుకట్ట వేసేందుకే
# ఈడీ, ఐటీ దాడులు

జిల్లాలోని దివ్యాంగులకు పరికరాలు అందజేసిన బండి సంజయ్




16లో...

**వేములవాడ, ప్రభాతవార్త :** అవినీతి తిమింగలాలకు అడ్డుకట్ట వేసేందుకే రాష్ట్రంలో కేంద్ర దర్యాప్తు సంస్థలు దాడులు చేస్తున్నాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పేర్కొన్నారు.



8 లో..

# నిధుల నిరీక్షణకు తెర

- ఎట్టకేలకు ఒక నెల నిధుల విడుదల
- 15వ ఆర్థిక సంఘం నిధులు నేరుగా ఖాతాల్లో జమ

**కోనరావుపేట,ప్రభాతవార్త:** ఎనిమిది నెలలుగా నిధుల కోసం ఎదురుచూస్తున్న నిరీక్షణకు ఎట్టకేలకు తెరబడింది. 15వ ఆర్థిక సంఘం నిధులు ఒక మార్చి నెలకు సంబంధించి నేరుగా పంచాయతీ ఖాతాల్లో జమ అయ్యాయి.




# మిల్లర్ల మాయాజాలం



మొదటి పేజీ తరువాయి...

**మిల్లింగ్ చేయకుండానే...:** పౌరసరఫరాల సంస్థ నిబంధనల ప్రకారం ఏటా వానాకాలం యాసంగి సీజన్లకు సంబంధించిన ధాన్యాన్ని ఆరు నెలల్లో కేటాయించిన ధాన్యానికి బియ్యం సరఫరా చేయాల్సి ఉంటుంది. కొంతమంది మిల్లర్లు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. కొందరు మిల్లులకు కేటాయించిన ధాన్యాన్ని పక్కదారిలో అమ్ముకుంటూ సొమ్ము కోట్లలో చేసుకుంటున్నారు. మరికొందరు ఇతర ప్రాంతం నుండి బియ్యం కొనుగోలు చేసి మిల్లులకు తీసుకొస్తున్నారు. ఇక్కడి నుండి వారికి కేటాయించిన గోదాములకు పంపిస్తున్నారు. మరికొంత మంది ప్రభుత్వానికి అందజేయాల్సిన ఒక సీజన్‌లోని బియ్యాన్ని వాయిదా వేస్తూ మరొక సీజన్లో వచ్చే ధాన్యం మిల్లింగ్(మరపట్టి) చేసి బియ్యం ఇస్తున్నారు. ఈ ఏడాది యాసంగి సీజన్‌కు అక్టోబర్‌తో గడువు ముగిసింది. గత ఏడాది వానాకాలం సీజన్‌కు సంబంధించి 85 శాతం మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లింగ్ చేయగా మిగతాది అలాగే ఉంది. ఈ ఏడాది యాసంగి సీజన్లో మిల్లులకు కేటాయించిన ధాన్యంలో ఇప్పటి వరకు కేవలం 20 శాతం లోపే మిల్లింగ్ చేయగా, మిగతా ధాన్యం బస్తాలు మిల్లులోనే ఉన్నట్లు మిల్లర్లు చూపుతున్నారు. అయితే మిల్లులో ధాన్యం మరడించకుండానే లాలి లారీల ద్వారా సరఫరా చేసి ఇతర జిల్లాలు వేరొక రాష్ట్రాల్లో విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం కేటాయించిన ధాన్యం మిల్లింగ్ చేయకుండానే విక్రయిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఇటీవల తంగళపల్లి శివారు ప్రాంతంలో లారీకి యాక్సిడెంట్ కావడంతో వెలుగులోకి వచ్చింది. పిడిఎస్ దందా కొనసాగించే మధ్యవరు_ల ద్వారా కొనుగోలు చేసిన బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగిస్తూ మోసానికి పాల్పడుతున్నట్లు తేటతెల్లమైంది.

మొక్కుబడిగా అధికారుల విధులు...: ప్రతిసారి బియ్యం పట్టుబడిన తర్వాత వాహన యజమాని, డ్రైవర్‌పై కేసులు నమోదు చేస్తున్న పౌరసరఫరాల శాఖ మరియు పోలీసు అధికారులు ప్రతినెల ఏదోఒక చోట జిల్లాలో పిడిఎస్ బియ్యం పట్టుబడుతున్నాయి. అసలు అక్రమార్కులు ఎవరనేది మాత్రం బయటకు రాకుండా లోలోపటనే ముగించేస్తున్నారు. బియ్యం తరలిపోకుండా రంగంలోకి దిగుతున్న అధికారులు పోలీసులు మొక్కుబడిగా విధులు నిర్వహిసు_న్నారన్న ఆరోపణలు ఉన్నాయి. రాయితీ బియ్యం తిరిగి మిల్లులకు వస్తున్నా సమాచారం పౌర సరఫఱాల శాఖ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని తెలుసుకున్న కొందరు విజిలెన్స్ అధికారులకు తెలపడంతో అక్రమ దందా చేస్తున్న కోనరావుపేట మండలం కనగర్తిలో ఒక మిల్లులో అధికారులు దాడులు చేసి పిడిఎస్ పట్టుకొని మిల్లును సీజ్ చేశారు. ప్రభుత్వ అధికారులు కావాలనే కొందరి మిల్లులోనే తనిఖీలు చేస్తున్నారు. ఇదంతా చేస్తున్నా అసలు సూత్రదారి ఎవరు... ఈ ఎందుకు దాడులు చేయిస్తున్నారు. అతని సంబంధించిన మిల్లులో ఎందుకు దాడులు చేస్తలేరనేది వేరే మిల్లర్లు తలలు పట్టుకుంటున్నారు. రాయితీ బియ్యాన్ని ప్రతి మిల్లులో 30 శాతం పిడిఎస్ బియ్యాన్ని కలుపుతున్నట్లు తెలుస్తుంది. గతంలో దించిన ధాన్యాన్ని అమ్ముకున్న మిల్లర్లు కొందరు హడావుడిగా ఇప్పుడు వచ్చే ధాన్యాన్ని మిల్లరు_ దించుకొని పాత ధాన్యం స్థానంలో ఇప్పుడు వచ్చిన దాన్ని స్టాక్ ఉన్నట్లు అధికారులకు చూపిస్తున్నారు. ఇకనుండి అయినా మిల్లర్ల ఆటకట్టించి ప్రభుత్వం రాయితీ బియ్యాన్ని మిల్లర్లు కలపకుండా పేదల బియ్యం పక్కదారి పట్టకుండా కాపాడాలని ప్రజలు అంటున్నారు.

## భూ సంబంధిత దరఖాస్తులను
# త్వరితగతిన పరిష్కరించాలి



మొదటి పేజీ తరువాయి...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

భూ సంబంధిత సమస్యలను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని సోమేష్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి పోడు భూముల సర్వే, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాల, జీవో 58, 59, 76 ధరణి టిఎం 33 మాడ్యుల్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్‌లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌తో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పోడు భూముల సర్వే దాదాపు పూర్తయిందని, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తయిన గ్రామాలలో గ్రామ సభ నిర్వహన పూర్తి చేయాలని, నవంబర్ 26 నాటికి పోడు భూములకు సంబంధించి క్షేత్ర స్థాయిలో సర్వే, గ్రామ సభలు, ఎస్‌డిఎల్‌సి ప్రక్రియ పూర్తి చేయాలని సిఎస్ సూచించారు. అనంతరం సిఎస్‌జీవో 58, 59, 76 భూ సంబంధిత అంశాలపై కలెక్టర్లతో చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పెద్దపల్లి ఆర్డీఓ డి.వెంకట మాధవ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, సంబంధించిన అధికారులు, తదితరులున్నారు.

# సెస్ డైరెక్టర్ స్థానాల పెంపునకు హైకోర్టు ఆమోదం

మొదటి పేజీ తరువాయి...

ఒకవైపు ఎన్నికల ప్రక్రియ కొనసాగిస్తూనే కొత్తగా పెంచిన నాలుగు డైరెక్టర్ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. జిల్లాలో మొత్తం ఓటర్లు 85,128 మంది ఉన్నారు. 2016 ఎన్నికల సమయంలో జిల్లాలో 1,68,025 ఓటర్లు ఉండగా ఇప్పటి వరకు మృతి చెందిన, డబుల్ ఓటర్లను తొలగించడం, బిల్లులు బకాయిలు ఉన్న వారి పేర్లను తొలగించడంతో 85,128 ఓటర్లు ఉన్నట్లు తేలడంతో పంచాయితీలలో జాబితాను ప్రదర్శిస్తున్నారు. ఓటరు జాబితా తప్పుల తడకగా ఉండడం ఒకరికి బదులు మరోకరి ఫోటోలు పడ్డాయి. పేర్లు కూడ తప్పు పడడంతో ఓటు వేసే సమయంలో ఇబ్బందులు గురవుతాయని పెర్కొంటున్నారు. ఈ సారి ఫోటో గుర్తింపు కార్డులతో ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహలు చేస్తున్నారు. మరోవైపు డిసెంబర్ 4న సెస్ డైరెక్టర్ స్థానాలకు రిజర్వేషన్‌లను ఎన్నికల అధికారులు ప్రకటించనున్నారు. డిసెంబర్ 5న ఎన్నికల నిర్వహన నోటిపికేషన్ ప్రకటించనున్నారు. డిసెంబర్ 13 నుంచి 15 వరకు నామినేషన్ల దాఖలు, 16న నామినేషన్ల పరిశీలన, 17న పోటిలో ఉన్న అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, 24న ఎన్నికలు, 26న ఓట్ల లెక్కింపు, 27న చైర్మన్ ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం సెస్ పరిధిలో 3 లక్షల 19 వేల 657 మంది సభ్యులుండగా అన్ని సర్వీసులు కలుపుకొని 2 లక్షల 64 వేల 466 ఉన్నాయి. 6 కోట్ల 20 లక్షల సభ్యుల వాటదనం ఉండగా సుమారు 200 కోట్లకు పైగా ఆస్తులున్నాయి. 11 డైరెక్టర్ స్థానాల నుంచి 15 స్థానాలకు పెరగడంతో పోటీ తీవ్రంగా ఉండనుంది. టిఆర్‌ఎస్, బిజెపి, కాంగ్రెస్, బిఎస్పీల నుంచి అభ్యర్థులు పోటీ చేయడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. పార్టీ రహితంగా సెస్ ఎన్నికలు జరుగుతున్నప్పటికి పార్టీ కండువాలతోనే ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుంటారు. టిఆర్‌ఎస్ పార్టీలో అధిక సంఖ్యలో పోటీ చేయడానికి అభ్యర్థులు పోటీ పడుతున్నారు. డైరెక్టర్‌లుగా పోటీ చేయడానికి తమకు అవకాశం కల్పించాలని నాయకులు ప్రయత్నాలు తీవ్రంగా చేస్తున్నారు. త్వరలో ఎన్నికల ప్రక్రియ మొదలు కానుండడంతో జిల్లాలో సహకార ఎన్నికల సందడి పెరిగిపోయింది. డైరెక్టర్‌ల స్థానాల పెంపుతో జిల్లాలో ఎన్నికల రాజకీయం వేడెక్కింది.



# డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి

**2023 జనవరి 15 వరకు పూర్తి చేయాలి**

**రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**

**మౌళిక వసతుల కల్పన కోసం రూ.205 కోట్లు మంజూరు**

**283 కాలనీలో సిద్ధంగా ఉన్న 18 వేల ఇండ్ల పంపిణీ ప్రక్రియ వెంటనే చేపట్టాలి**

**18 వేల కోట్ల ప్రాజెక్ట్‌లో ఇప్పటి వరకు దాదాపు 12 వేల కోట్లు ఖర్చు చేశాం**

**లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేయాలి**

**రెండు పడక గదుల ఇండ్ల లబ్దిదారుల ఎంపికపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర గృహనిర్మాణ శాఖమంత్రి సి.ఎస్.సోమేష్‌కుమార్‌లు**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా 2023 జనవరి 15 నాటికి డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి మంత్రి,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్, హౌసింగ్ స్పెషల్ ఛీప్ సెక్రటరీ సునీల్ శర్మ,రాష్ట్ర ఉన్నత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెండు పడక గదుల గృహనిర్మాణం పురోగతి, లబ్ధిదారుల ఎంపిక, ధరణి, భూసంబంధిత తదితర అంశాలపై సమీక్షించారు .ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 18 వేల 328 కోట్ల వ్యయంతో 2.91 లక్షల డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి,పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించేలా వందశాతం సబ్సిడీతో పంపిణీ చేసేలా సిఎం కెసిఆర్ ప్రాజెక్టును రూపొందించారని తెలిపారు. జీహెచ్ఎంసి పరిధి మినహాయించి రాష్ట్రవ్యాప్తంగా 62వేల డబుల్ బెడ్‌రూం ఇండ్లు పూర్తయ్యాయని,40 వేల ఇండ్లు నిర్మాణం తుది దశలో ఉన్నాయని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 33 వేల మంది లబ్దిదారులను ఎంపిక చేసి వారికి 26 వేల ఇండ్లను అందజేసామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో మార్గదర్శకాల ప్రకారం జిల్లా కలెక్టర్‌లు వారి పరిధిలో నిర్మాణం పూర్తయిన,తుది దశలో ఉన్న ఇండ్లకు 69 వేలమంది లబ్దిదారులను ఎంపిక చేయాలని మంత్రి సూచించారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మించిన గ్రామం,పట్టణ పరిధిలో అధికసంఖ్యలో అర్హులైన లబ్దిదారులకు ఉన్న నేపథ్యంలో లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా ఎంపిక చేయాలని, మిగిలిన అర్హులు వివరాలతో వెయిటింగ్ లిస్టు జాబితా తయారు చేయాలని మంత్రి సూచించారు.డబుల్‌బెడ్‌రూం ఇండ్ల లబ్దిదారుల ఎంపిక,పూర్తయిన ఇండ్ల పంపిణీ క్షేత్రస్థాయిలో సమాంతరంగా జరగాలని మంత్రి అధికారులకు సూచించారు. రెండు పడక గదుల ఇండ్ల పంపిణీ పూర్తయిన లబ్దిదారుల వివరాలు ప్రభుత్వ పోర్టల్‌లో నమోదు చేయాలని కలెక్టర్‌లకు సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా 283 కాలనీలో 18 వేల డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పంపిణీకి సిద్దంగా ఉన్నాయని,సంబంధించిన ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పంపిణీ చేయాలని కలెక్టర్‌లకు మంత్రి సూచించారు.డబుల్‌బెడ్‌రూం ఇండ్లకు త్రాగునీటి సరఫరా,డ్రైనేజి,విధ్యుత్ కనెక్షన్ వంటి మౌళిక వసతుల కల్పనకు రూ.205 కోట్లు మంజూరు చేశామని,నిధులను వినియోగించుకుంటూ మౌళిక వసతుల కల్పన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్లుకు సూచించారు.18 వేల కోట్ల ప్రాజెక్టులో భాగంగా ఇప్పటి వరకు 11,990 కోట్ల రూపాయల బిల్లులు చెల్లించామని,నిధులకు ఎలాంటి కొరత లేదని,రాష్ట్రవ్యాప్తంగా తుదిదశ నిర్మాణంలో ఉన్న 40 వేల రెండు పడక గదుల ఇండ్లు వేగవంతంగా పూర్తి జరిగేలా కలెక్టర్లు పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు.డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణ పురోగతిని కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ వేగం పెంచాలని,ప్రతి మాసం పురోగతి పై రివ్యూ నిర్వహిస్తామని,జనవరి 15 నాటికి సంపూర్ణ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న చీఫ్ సెక్రటరీ సోమేష్‌కుమార్ మాట్లాడుతూ,డబుల్‌బెడ్‌రూం ఇండ్ల లబ్దిదారుల ఎంపిక,తుదిదశలో ఉన్న ఇండ్ల నిర్మాణం,మౌళిక వసతుల కల్పన వంటి అంశాలపై జిల్లాకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని అమలు చేయాలని సిఎస్ సూచించారు.జిల్లాలో పంపిణీకి సిద్దంగా ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లను స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని తేది నిర్ణయించుకొని పంపిణీ చేయాలని అన్నారు.పోడు భూముల సర్వే ప్రక్రియ పూర్తిచేసి,గ్రామ సభలు నిర్వహణ పూర్తి చేయాలన్నారు.జీవో 58,59,76,టీఎం-33 ధరఖాస్తుల పరిష్కారం పూర్తి చేయాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ,జిల్లాలో రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పురోగతిపై నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాకు మంజూరు చేసిన ఇండ్ల సంఖ్య టెండర్ పూర్తి అయినవి,నిర్మాణం ప్రారంభమైన ఇండ్లు,దశలో ఉన్న నిర్మాణ ఇండ్ల వివరాలు,అధికారుల ఎంపిక సంపూర్ణ అంశాలను పరిగణలోకి తీసుకొని నివేదిక సిద్దం చేసి సమర్పించాలని కలెక్టర్ సూచించారు.ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత, మకరంద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పట్టణాన్ని సర్వంగ సుందరంగా తీర్చి దిద్దుతా

### -ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణాన్ని సర్వంగ సుందరంగా తీర్చి దిద్దుతానని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. గురువారం మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం గురువారం జరిగింది. ఇట్టి సమా వేశానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్‌రావు హాజరుకాగా కౌన్సిలర్ చెట్లపల్లి మీనా సుఖేంధర్‌గౌడ్ మాట్లాడుతూ మార్కెట్ యందు పెద్ద డ్రైనేజి పనులు త్వరగా పూర్తి చేయాలని, శాస్త్రి విగ్రహం నుండి హెడ్ ఫోస్టాఫీస్ వరకు ఇరువైపుల డ్రైనేజీ, స్థంభాలకు విద్యుత్ దీపాలు, రోడ్ల పనులను చేపట్టి సుందరంగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం 14వ వార్డు కౌన్సిలర్ ఆర్మూర్ పోచయ్య మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ విభాగం నందు రెగ్యులర్ ఆఫీసర్లను నియమించాలని కోరారు. అనంతరం కౌన్సిలర్ బర్ల మధులత మాట్లాడుతూ మున్సిపల్ నందు ఒప్పంద పారిశుద్ధ్య కార్మికులుగా కొనసాగుతున్న 60సం.లు పైబడిన వారిని తొలగించడంతో వారికి ఉపాధి లేదని వారి కుటుంబంలో ఏవరికైనా అర్హులైన వారికి ఉపాధి ఇవ్వాలని తెలిపారు. అనంతరం కౌన్సిలర్ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ బకాయిలు ఉన్న నల్ల బిల్లులు వసూలు చేపట్టాలని, ఆయా వార్డులలో స్వైర విహారం చేస్తున్న పందులు, కుక్కల, కోతుల బెడదను ఆరికట్టాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయా వార్డులలో నెలకొన్న సమస్యలు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టి పట్టణాన్ని సుందరీకరణంగా తీర్చి దిద్దుతానని తెలిపారు. అనంతరం సమావేశంలో ప్రవేశపెట్టిన 14ఆంశాలను కౌన్సిల్ సభ్యు లందరూ చర్చించి ఏకగ్రీవంగా ఆమో దించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, మిషన్‌భగీరథ అధికారులు, ఆది . కారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ధరణీ పోర్టల్ ను రద్దు చేయాలని కాంగ్రెస్ నాయకులు నిరసన

### డిప్యూటీ తాసీల్దార్ క్ వినతి పత్రం

ప్రభాత వార్త ఇల్లంతకుంట



ఇల్లంతకుంట మండలంలో టీపీసీసీ రేవంత్ రెడ్డి పీలుపు మేరకు ఈ ధరణీ పోర్టల్ రద్దు చేయాలని కాంగ్రెస్ నాయకులు రోజు రైతంగా సమస్యలపై పసుల వేంకటీ మట్లాడుతు రైతులకు ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ ఒక్కసారి కాకుండా ఆరు విడుతలలో చేయడం వల్ల రైతులకు బ్యాంక్ వడ్డీలకె సరిపోతుంది ఏండ్లు గడుస్తున్నా రుణమాపి హమి లేదు ప్రభుత్వం రుణమాపీ చేయకపోడంతో బ్యాంకర్ల ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు మా కాంగ్రేస్ ప్రభుత్వం హయాంలో దళితులకు గిరిజనులకు వ్యవసాయం కోసం ఇచ్చిన ఆసైన్డ్ భూములను ప్రభుత్వం గుంజుకుంటుంది వీటన్నింటీంపై ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కారించాలి అని లేకపోతే కాంగ్రెస్ పార్టి ఆధ్వర్యంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం అన్నారు అనంతరం డిప్యూటీ తహసీల్దార్ వినయ్ క్ వినతిపత్రం అందజేరు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పసుల వేంకటి నియెజకవర్గ యువజన అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమారు వీరెశం ఎరోజు సంతోష్ మల్లేశం గూడ నరెందర్ రెడ్డి రమణా రేడ్డి ప్రసాదు గజ్జల కర్ణ అయ్యన్న గారి సత్యవతి బాబు.మాచ్చ రాజేశం సురేందర్ రెడ్డి.దాస్ సురెష్. సుధాకర్.సమీర్.రాజేందర్ రెడ్డి మదుసుదన్ రెడ్డి నరసయ్య రాజయ్య తదితరులు పాల్గోన్నారు

## గుడుంబా స్థావరాలపైన ఎక్సైజ్ సిబ్బంది దాడి

### -100లీటర్ల బెల్లంపాకం ధ్వంసం
### - 5లీటర్ల నాటుసారా స్వాధీనం

మంథని రూరల్- ప్రభాతవార్త



మండలంలని కాకర్లపల్లి గ్రామంలో గుడుంబా తయా రీచే స్తున న్నట్లు సమాచారం అందుకున్న మంథని ఎక్సైజ్ సిఐ గురువయ్య సమాచారం మేరకు ఎస్సై సాయిరాం ఆధ్వర్యంలో సిబ్బంది గ్రామంలో తనిఖీలు నిర్వహించి నాటుసారా తయారీకి ఉపయోగించే 100లీటర్ల బెల్లంపాకం ధ్వంసం చేశారు. కాకర్లపల్లి గ్రామానికి చెందిన తీగల రవి అనేవ్యక్తి గుడుంబా తయారీచేస్తున్నట్లు సమాచారంతో అతని స్థలంలో తనిఖీలు చేయగా బెల్లలం పాకంతో పాటు 5లీటర్ల గుడుంబా దొరికిందన్నారు. ఈమేరకు రవిపైన కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. ఈ దాడిలో సిబ్బంది మహేందర్, శ్యాం, సతీష్ పాల్గొన్నారు.

## అర్థిక సహాయం అందించిన సిపిఎస్ జిల్లా అధ్యక్షుడు

ప్రభాత వార్త ఇల్లంతకుంట



ఇల్లంతకుంట మండలం రహీంఖాన్‌పేట గ్రామం లో విషాదం చోటు చేసుకుంది తండ్రి బత్తిని కనుకయ్య తల్లి బత్తిని భాగ్యలక్ష్మీ వీళ్లకు ఒక కుమరుడు కరున్ చిన్న తనంలోనే తల్లీని తండ్రిని కోల్పోయడు అనాధగా మరిన ఆబ్బాయికి అర్ధికసహయం చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఎస్ ఉపాధ్యయ సంఘం అధ్యక్షుడు అయ్యన్న గారి హరికృష్ణరెడ్డి 3000రూపాయలు అందిచారు విరితోపాటు మాజి సర్పంచ్ కముటం రాములు కముటం రాజయ్య పాల్గోన్నారు తల్లి తండ్రి లేని అనాథబాలుడికి అపన్న హస్తం అందించి మానవత్వం చాటుకోవాలని ప్రాదేయపడుతున్నారు

## రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న ధరణి పోర్టల్ రద్దు చేయాలి

మల్యాల ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రభుత్వం భూములకు సంబంధించి ధరణి పోర్టల్ ఏర్పాటు చేసి రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని వెంటనే ధరణి పోర్టల్ రద్దు చేయాలని మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై మల్యాల తహశీల్దార్ సుజాతకు వినతి పత్రం అందించారు, రైతులు పండించిన పంటలను కొనుగొలు సమయంలో మిల్లర్ల దోపిడీని అరికట్టాలని, ఈ సందర్భంగా పేర్కొన్నారు, కార్యక్రమంలో నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, దారం ఆదిరెడ్డి, లక్ష్మణాచారి, రామాంజనేయులు, రామగిరి మురళి, వీరబత్తిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన వ్యవసాయ కళాశాల విద్యార్థులు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

పొలాస వ్యవసాయ కాలేజి విద్యార్థులు గురువారం,ప్రొఫెసర్లు గుల్లపేట సెర్ప్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియ,నాణ్యత ప్రమాణాలు చూడటం,తూకం,పుస్తకాల నిర్వహణ తదితర అంశాలను కొనుగోలు కమిటీ సభ్యులను,రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సిసి సంతోష్,విఓఏ జ్యోతి,కమిటీ సభ్యులు,అసిస్టెంట్ ప్రొఫెసర్ సౌజన్య బృందం,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## వాకర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రద్ధాంజలి

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని అద్దాలు క్యాంపులో గల వాకర్ సభ్యులు గన్నమనేని హనుమంతరావు గత మూడు రోజుల క్రితం హఠాత్‌గా మర ణించారు.తోటి సభ్యులందరూ ఘనంగా నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూ ర్చాలని భగవంతుని కోరుకుంటూ,వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని సభ్యులందరూ శ్రద్ధాంజలి ఘటించారు. వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అయిలినేని వెంకటేశ్వరరావు,కోశాధికారి కమటాల సునీల్,ఆర్గనై సెక్రటరీ భూష గంగాధర్,కార్యవర్గ సభ్యులు రవీందర్రావు, తిరుపతిరెడ్డి, అశోక్, సత్యనారాయణరావు,అంజా గౌడ్,అడ్వకేట్ రామచంద్రన్, ముప్పాల రామచంద్ర రావు,రాజన్న రాజేంధర్,సురేష్‌రెడ్డి,బోయిన్‌పల్లి ప్రసాద్‌రావు, మల్లారెడ్డి,నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలు పరిష్కరించండి

### చిలువేరి నారాయణగౌడ్

కొడిమ్యాల ప్రభాత వార్త:

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ఆదేశాల మేరకు టిఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు లక్ష రూపాయల రుణమాఫీ చెయ్యకపోవడం, వ్యవసాయం పై ఇచ్చే సబ్సిడీలను ఎత్తివెయ్యడం, ప్రకృతి వైపరీత్యాలకు నష్టపరిహారం చెల్లించకపోవడం, ధరణి పోర్టల్ తప్పులకు నిరసనగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణగౌడ్ ఆధ్వర్యంలో కొడిమ్యాల మండల తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి తహసీల్దార్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యంపిటిసి సభ్యులు జమల్పూరి రాజేందర్, వార్డు సభ్యులు చిలువేరి ప్రసాద్, బండి లక్ష్మిరాజం, ముత్యం రెడ్డి, స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముంపు గ్రామాలుగా ప్రకటించి, రైతులకు సాగు నీరందించాలి

### కాంగ్రేస్‌పార్టి నియోజకవర్గ ఇంచార్జి మేడిపల్లి సత్యం

ప్రభాతవార్త,గంగాధర..



.నారాయణపూర్ రిజర్వార్ ముంపు గ్రామాలుగా ప్రకటించి రైతులకు వెంటనే సాగు నీరందించాలని కాం గ్రేస్‌పార్టి నియోజకవర్గ ఇంచార్జి మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండల కేంద్రంలో మాటాడుతూ నారాయణ పూర్ రిజర్వాయర్ ఆనుకొని ఉన్న చర్లపల్లి, మంగపేట, నారాయణపూర్ గ్రామాలను ముంపుగ్రామాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ముంపు గ్రామా లుగా ప్రక టించాలని డిమాండ్ చేస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం బెదిరింపులకు గురిచేస్తూ కేసులు పెడుతున్నట్లు తెలిపారు. ఎల్లచెరువు, నారాయణపూర్ చెరువు తెగిన కట్టలు మరమత్తులు చేసి వెంటనే రైతులకు సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రైతులతో కలిసి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రేస్‌పార్టి అధ్యక్షులు పురుమల్ల మనోహర్,రామిడిరాజిరెడ్డి,బాస్కర్ రాజిరెడ్డి,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక విధానాలను రద్దు చేయాలి

<u>కోరుట్ల, ప్రభాతవార్త</u>

తెరాస ప్రభుత్వం తెచ్చిన రైతు వ్యతిరేక విధానాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి తహశీల్దార్‌కు వినతిపత్రం అంజదేశారు. ఏకకాలంలో రైతుల రుణాలను తక్షణమే రద్దు చేయాలన్నారు. అటవీ భూములు 2006 హక్కుల చట్టం ప్రకారం అందరికీ భూమి హక్కు కల్పించాలని, కౌలు రైతులను గుర్తించి, భూమి పట్టా దారు హక్కులకు ఎటువంటి భంగం కలుగకుండా చూడా లన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ పట్టణ, మండలాధ్యక్షులు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజం, నాయ కులు బోయినిపల్లి సత్యం రావు, నర్సయ్య,



అమరేందర్, నయీం, లావణ్య, రిజ్వాన్, వెంకటేష్, భాజన్న, రాజేష్, నర్సయ్య, నబీ, వెంకట్, సత్యనారాయణ, రంజిత్ గుప్తా, రవీందర్‌రెడ్డి, నర్సయ్య, గంగాధర్, సుధీర్, లింబా ద్రి, సలీం, జబ్బార్, నజ్జు, వెంకటేష్, హమీద్, అయుబ్, భాస్కర్, ముజ్బిల్, రసూల్, ఆయూబ్, ఇర్షాద్, రాజేందర్, యాకూబ్, నసీర్ పాల్గొన్నారు.

**మేడిపల్లిలో...**

మేడిపల్లి: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతు భూమి, వ్యవసాయ, ధరణి, వడ్ల తాలు, తప్పు, ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ బసీరుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏనుగు రమేష్‌రెడ్డి, దామోదర్, జలేందర్, నర్సయ్య, శంకర్, నర్సయ్య, యూసుఫ్, గంగారెడ్డి, దశరథరెడ్డి, శంకర్‌గౌడ్, రాజరెడ్డి, శేఖర్, మహిపాల్, రవి, ముజాహిద్ పాల్గొన్నారు.

## అదనపు తూకం నిలిపివేయాలి

### మార్కెట్ యార్డును సందర్శించిన ఎమ్మెల్సీ

<u>రాయికల్, ప్రభాతవార్త</u>



అదనపు తూకంతో రైతులు క్వింటాల్‌కు 5కిలోలు నష్టపోతున్నారని, ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు అమ్ముకునేందుకు కష్టపడాల్సి వస్తుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా శివాజీ విగ్రహం నుండి మార్కెట్ యార్డు వరకు బైక్ ర్యాలీలో వెళ్లి మార్కెట్ యార్డును సందర్శించారు. మార్కెట్ యార్డు స్థలంలో సమీకృత మార్కెట్ యార్డు చేపడుతున్నారని, కలెక్టర్‌కు విన్నవించుకున్న స్పందలన లేదని జీవన్‌రెడ్డి ముందు రైతులు వాపోయారు. మార్కెట్ యార్డు నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు కాంగ్రెస్ జెండాలు పట్టుకొని, నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం నాణ్యతను అధికారులు నిర్ధారించి తర్వాత కూడా తాలు ఉందంటూ మిల్లర్లు కోత విధించడం ఏంటని ప్రశ్నించారు. మిల్లర్ అదనపు తూకం వేయాలంటూ ఒత్తిడి చేయడంపై ఫ్యాక్స్ సీఈఓపై చర్యలు తీసుకోవడం ఏంటని, మిల్లర్లపై ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రైతులు ఒక కిలో అదనపుతుకానికి అంగీకరించినా కోత విధిస్తుండడం దారుణమన్నారు. ధరణిలో భూసమస్యలు మెరుగైన పద్దతిలో అమలు చేయాని, జీపీఎస్ పద్దతిలో ఆకాంక్ష, రేఖాంశాల ఆధారంగా భూసరిహద్దులు చేపడుతామని అసెంబ్లీలో ప్రకటించినా ఇప్పటివరకు అమలు కాలేదన్నారు. సమీకృత మార్కెట్ పేరిట వ్యవసాయ మార్కెట్ భూమి లాక్కోని రైతుల నోట్లో మట్టి కొట్టవద్దని, మార్కెట్ భూమి సేకరణ నిలిపివేయాలని, భూమిని రక్షించేందుకు ప్రాణత్యాగానికైనా సిద్ధమన్నారు.

## నిధులు మంజూరీ చేయాలని ఎమ్మెల్యేకు వినతి

<u>రాయికల్, ప్రభాతవార్త</u>



మండలంలో అయోధ, ఉప్పుమడుగు శ్రీకొండ సీతారామచంద్రస్వామి ఆలయంలో కళ్యాణ మంటపం, భోజన శాఖ నిర్మాణం కొరకు నిధులు మంజూరీ చేయాలని కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఆయన నిధుల మంజూరీకి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లుజీవన్‌రెడ్డి, ముత్తన్న, ఎంపీటీసీ భారతరవీందర్, ఉపసర్పంచ్ ఏనుగు రవీందర్, ఆలయ చైర్మెన్ సుదర్శన్‌రెడ్డి, వైస్ చైర్మెన్ వినోద్‌రావు, కోశాధికారి గంగాధర్, సురేష్‌గౌడ్, ఆదిత్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

<u>కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:</u>



మండలంలోని మాదాపూర్ గ్రామ పంచాయతీ అవరణలో సర్పంచ్ దారిశెట్టి రాజేష్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. మంజూరైన లబ్ధిదారునికి కె. నర్సయ్యకు 40వేల చెక్కును పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డం మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ గడ్డం అదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

### -డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి

<u>చొప్పదండి ప్రభాతవార్త:</u>

ధాన్యం కొనుగోల్లు నత్తనడకన కొనసాగుతున్నాయని కొనగొళ్లను వేగవంతం చేయాలని డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం పిసిసి అద్యక్షులు రేవంత్‌రెడ్డి ఇచ్చినపిలుపు మేరకు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్బంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ పంట చేతికొచ్చి నెల రోజులు కావస్తున్న కొనుగోళ్లు నత్తనడకనసాగుతున్నాయని వెంటనే వెగవంతం చేయాలని కోరారు. ప్రతి రైతు కుటుంబానికి ఒకేసారి లక్ష రూపాయల రుణమాఫీ ఇచ్చి నాలుగేళ్లు పూర్తి అయిన కూడా అమలు చేయలేదని, దీంతో రైతులకు బ్యాంకుల ద్వారా అప్పు పుట్టకప్రైవేటు వ్యక్తుల నుంచి రుణాలు పొంది తిరిగితీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. దరణి పోర్టల్ వల్ల చాలా చోట్ల అర్హులకు అన్యాయం



జరిగిందని దీని వల్ల సన్నకారు రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే ధరణి పోర్టల్‌ని ప్రక్షాళన చేసి అర్హులైన వారికి పట్టాదారు పాసుపుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అద్యక్షులు ముద్దం తిరుపతి, జిల్లా బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్, నాయకులు మావురపు రాములు, పెరుమాండ్ల రవీందర్ గౌడ్, ఈర్ల స్వామి, కనుమల్ల రాజశేఖర్, సంబోజి సునిల్, గోల్లే సంపత్, బండారి వినోద్‌కుమార్, మేడి శంబయ్య, తదితరులు పాల్గోన్నారు.




## వ్యవసాయ మార్కెట్ ఆధునీకరణకు కృషి

### : ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

<u>కోరుట్ల, ప్రభాతవార్త</u>



పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆధునీకరణకు కృషి చేస్తున్నామని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మెన్ భవనం, పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి మంజూరైన రూ. 45లక్షల నిధుల పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు సమయంలో కేంద్రానికి వచ్చే రైతులకు సౌకర్యార్థం నూతన టాయిలెట్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మార్కెట్ కమిటీకి వచ్చే రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.

**మైనార్టీల సంక్షేమానికి కృషి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలతో పాటూ మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తుందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని మద్దుల చెరువు ప్రాంతంలో గల వక్ఫ్ బోర్డ్ భూములను సర్వే చేయించి 99గుంటల భూమిని మైనార్టీలకు అప్పగించారు. గత కొంత కాలంలో ఇట్టి భూమి కబ్జాకు గురి కావడం, సర్వే చేయించి పూర్తి స్థాయి భూమిని అప్పగించి, అట్టి స్థలంలో ప్రభుత్వ పక్షాన షాదీఖానా ఏర్పాటు చేసి, మైనార్టీలకు ఉపయోగంలోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, సహకార సంఘ అధ్యక్షుడు ఎలిశెట్టి భూంరెడ్డి, నాయకులు గుడ్ల మనోహర్, కాశిరెడ్డి మోహన్‌రెడ్డి, అన వ్రర్‌లతో పాటూ ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొడగట్టులో భక్తురాలు పోగొట్టుకున్న పర్సును ఏఎస్ఐ

<u>మల్యాల ప్రభాత వార్త:</u>

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయానికి వచ్చి స్వామి వారి దర్శనం చేసుకోవడానికి గురువారం కళ్యాణ కట్ట వద్ద తన భర్త తలనీలాలు తీసుకున్న సమయంలో గోదావరిఖనికి చెందిన పద్మావతి అనే భక్తురాలు తన చేతిలోని పర్సును అక్కడే మర్చిపోగా స్థానిక ఔట్ పోస్ట్ డ్యూటీలో ఉన్న మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ కి పర్సులో 21150 డబ్బులు ఉన్నాయని భక్తురాలు సమాచారం అందించారు. దీంతో వెంటనే ఎస్ఐ ఆలయంలో గల సీసీ కెమెరాలు పుటేజీల పరిశీలనపాటు తన సిబ్బందితో గాలించి భక్తురాలు పోగొట్టుకున్న చేతి పర్సు స్వాధీనం చేసుకొని ఆమెకు అందజేశారు.

## తహసీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రేస్ పార్టి దర్నా

<u>ప్రభాతవార్త,గంగాధర..</u>



వ్యతిరేఖ విధానాలకు నిరసనగా కాంగ్రేస్‌పార్టి ఆదేశానేసారం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు గురువారం మండల కాంగ్రేస్‌పార్టి అధ్యక్షులు పురుమల్ల మనోహర్ దర్నా చేశారు. ధరణిపోర్టల్ తప్పులు ఉన్నాయంటూ నిరసన వ్యక్తం చేశారు. తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధానాకార్యదర్శి రామిడి రాజిరెడ్డి, రాచమల్ల బాస్కర్, దూలం వీరేశం గౌడ్, రేండ్ల రాజిరెడ్డి, చిందం శ్రీధర్, బూరుగు గంగన్న కార్యకర్తలు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# రైతు సమస్యలపై కాంగ్రెస్ పార్టీ మహాధర్నా

## ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి

గొల్లపల్లి,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు,ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు మేరకు గురువారం రోజున ఉదయం 10.00 గంటలకు గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై స్థానిక మార్కెట్ యార్డ్ దగ్గర మహాధర్నా నిర్వహంచారు.ఈ సందర్భంగా గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,గొల్లపల్లి గ్రామ సర్పంచ్



ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్‌లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బస్తాకు 43 కిలోలు కాకుండా 41 కిలోలు తూకం వేయాలని,రైతు రుణమాఫీ చేయాలని రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చిర్ర గంగాధర్,సరసాని తిరుపతిరెడ్డి, రేవల్ల సత్య నారాయణ గౌడ్, మాజీ సర్పంచ్‌లు భీమా సంతోష్, భాస్కర్ రావు, కాసా రపు రాయ లింగంగౌడ్, ఎంపిటిసి సభ్యులు లంబ లక్ష్మణ్, ఉపసర్పంచ్‌లు హరి కిరణ్, కొండ వెంకటేష్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాపెల్లి గంగన్న,చిర్ర దిలీప్, తడగొండ విజయ్,గడ్డం తిరుపతిరెడ్డి, చెవులమద్ది గంగాధర్, రమేష్, నక్క విజయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తిరుపతి,కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు నేరెళ్ల మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు విజయ్,సంకటి శేఖర్,నల్ల విక్రమ్‌రెడ్డి, సురేందర్, తిరుపతి,మారం కుమార్,రాజేశ్,ఎస్వీయుఐ మండల అధ్యక్షులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన దంపతులను పరామర్శించిన కస్తూరి సత్యం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలోని బిజెపి పార్టీ గొల్లపల్లి మండల ప్రధాన కార్యదర్శి శ్రీపతుల గంగారం తల్లి దండ్రులు దేవమ్మ-నారాయణ దంపతులు గత మూడు రోజుల క్రితం రాఘవపట్నం-గొల్లపల్లి రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్ భద్రకాళి హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా గురువారం వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం.వెంట గొల్లపల్లి మండల నాయకులు సంకటి గంగరాజం,కొక్కు లక్ష్మణ్ ఉన్నారు.

## మహాసభల కరపత్రం ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభల కరపత్రాన్ని గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆవిష్కరించారు.మహాసభలు విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్ జైపాల్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధ్యావర సంజీవరాజు,జిల్లా ఉపాధ్యాక్షులు గుర్రం చంద్రశేఖర్, మాకు రాజలింగం, సంయుక్త కార్యదర్శిలు పి.శ్రీనివాస్,ఆర్ శ్రీనివాస్,ఏ లింగారెడ్డి, సతీష్, సీనియర్ జర్నలిస్టు మేనేని రవీందర్రావు,ఆదిత్య,ఎం శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలి

### - కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

మంథని - ప్రభాతవార్త



రైతుల సమస్యలపైన ప్రభుత్వం సరైనవిధంగా స్పందించటం లేదని రైతులు అనేక సమస్యలు ఎదు ర్కొంటున్నారని వారి సమస్యలను వెంటనే పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ మండల కాం గ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం తాహాసీల్దార్ కార్యాలయం ఎదటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా మండల పార్టీ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధరణి వెబ్‌సైట్ ద్వార రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ధరణిపేరుతో భూరికార్డులను నిర్వహించే భాద్యత విదేశీ సంస్థకు అప్పగించటం దారుణమన్నారు. అటవీభూ హక్కుల చట్టం 2006 ప్రకారం భూమి హక్కు కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన అసైన్డు భూములను నిశేదిత జాబితా నుండి తొలగించి వారికి పట్టాలు ఇవ్వాలన్నారు. అనంతరం తాహసీల్దార్ కార్యాలయంలో ఇంఛార్జీ తాహసీల్దార్‌కు వారు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, జంజర్ల శేఖర్, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, మాజీ సర్పంచ్ రాం రాజశేఖర్, ఆజీంఖాన్, కడుదుల వెంకన్న, సోషల్‌మీడియా జిల్లా ఇంఛార్జ్ ఆరెల్లి కిరణ్‌గౌడ్, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కలోత్సవ్ 2022-23 పోటీలకు ఎంపికైన మానస స్కూల్ విద్యార్థి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో నిర్వహించిన కలోత్సవ్ 2022-23 కార్యక్రమంలో జగిత్యాల పట్టణంలోని మానస ఎక్సెలెన్స్ స్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థిని శ్రీపాద మీనాక్షి సోలో మ్యూజిక్ ఇన్స్ట్రుమెంటల్ గిటార్ ఇన్ క్లాసికల్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని జగిత్యాల డీఈఓ జగన్మోహన్‌రెడ్డి అభినందించి ధృవపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజితరావు,డైరెక్టర్లు శ్రీధర్‌రావు,హరిచరణ్‌రావు,మౌనికరావు,మ్యూజిక్ టీచర్ కె.ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

## గడ్డిమందు విక్రయించే ముందు వారి వివరాలు సేకరించాలి

### - ఫర్టిలైజర్ షాపు యజమానులకు సిఐ అవగాహన

మంథని - ప్రభాతవార్త



రైతులకు గడ్డిమందులు విక్రయించే సమయంలో ఫర్టిలైజర్ దుకాణా యజమానులు కొనేవారి వివరాలు పూర్తిస్థాయిలో తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు తెలిపిన పిదప గడ్డిమందు విక్రయించాలని మంథని సిఐ సతీష్ తెలిపారు. గురువారం సిఐ కార్యాలయంలో ఆయన పట్టణంలోని ఫర్టిలైజర్ యజమానులతో అవగాహన సమావేశం నిర్వహించారు. రామగుండం సిపి చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు డిసిపి, ఏసిపి ఉత్తర్వుల ప్రకారం గడ్డిమందు విక్రయాలపైన ఆయన దుకాణాల యజమానులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఈ మద్యకాలంలో చాలామంది గడ్డిమందును కొనుక్కొని వెళ్లి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు. ఆత్మహత్యలకు పాల్పడే వారు వీటిలో ఉండే అత్యదిక మోతాదులో రసాయనాలు ఉండటంతో ఆత్మహత్యలకు ప్రయత్నించిన వారి శరీరంలో అవయవాలు దెబ్బతిని తొందరగా మరణిస్తున్నారని ఆయన అన్నారు. దుకాణాలకు గడ్డి మందు కొనటానికి వచ్చిన వారికి అది అవసరమా లేదా అని తెలుసుకోవాలన్నారు. అదేవిదంగా గడ్డిమందు కొనటానికి వచ్చిన వారి వివరాలు తెలుసుకోవాలన్నారు. దుకాణాల యజమానులుఈవిధంగా చేస్తే ఒకరి ప్రాణాలు కాపాడినవారవుతరాని ఆన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ షాపు యజమానులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు తీర్చాలని కాంగ్రెస్ నాయకులు నిరసన

పెగడపల్లి - ప్రభాతవార్త :



టిపిసీసీ అధేశానుసారం రైతుల సమస్యలు ప్రభుత్వం తీర్చాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక అన్ని వర్గాల ప్రజలు భాగుపడుతారనుకుంటే ముఖ్యంగా రైతులకు తీరని అన్యాయం జరుగుతుందని వాపోయారు. రైతులకు రుణ మాఫీ వెంటనే ఆమలు చేయాలని, కోత లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర అందించాలని, ధరణి పోర్టల్ రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, బతికపల్లి, లింగాపూర్ సర్పంచ్‌లు తాటిపర్తి శోభరాణి, ఈరెల్లి శంకర్, లింగాపూర్ ఎంపిటీసీ సభ్యులు పూసాల శోభ తిరుపతి, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, ప్రధాన కార్యదర్శి చాట్ల విజయభాస్కర్, నాయకులు ఆకుల విష్ణు, పురుషోత్తం, అనీల్ గౌడ్, తోట మల్లేశం, సత్యనారయణ రెడ్డి, తడగొండ తిరుపతి, జితేంధర్ గౌడ్, గర్వంధ రమేష్, ప్రశాంత్, ప్రవీన్, రాకేష్, అరికట్ల సంజీవ్, లక్ష్మీరాజం, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఇంటి పన్ను చెల్లించాలి

రామగిరి, నవంబర్24, ప్రభాతవార్త



మండలంలోని రత్నాపూర్ గ్రామంలోని ప్రజలందరు సకలంలో ఇంటి పన్ను చెల్లించాలని సర్పంచ్ పల్లె ప్రతిమ గురువారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామా పంచాయితీ కార్యలయంలో ఇంటి నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరు తమ ఇంటి పన్నును చెల్లించి పచాయితీ కార్యయలం నుంచి రశీదు పొందాలని అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ ప్రతిమ తన ఇంటి పన్ను రూ.1000 చెల్లించారు. అదే విధంగా వార్డు సభ్యుడు సురేష్ చెల్లించారు. 22-23 ఈ ఆర్థిక సంవత్సరంకు రూ.4.35లక్షల టాక్స్, నాన్‌టాక్స్ బకాయిలున్నాయని, డిసెంబర్ 5లోపు ప్రతి ఒక్కరు ఇంటి పన్ను చెల్లించి గ్రామా అభివృద్ధికి సహాకరించాలన్నారు. అనంతరం సీఎం కేసీఆర్ ఇచ్చిన రూ.10 లక్షల నిధులకు గ్రామలంలో వివిధ అభివృద్ధి పనులను చేప్పట్టడంకు తీర్మాణం చేశారు. ఈ క్యాక్రమంలో ఉప సర్పంచ్ సత్యరెడ్డి, వార్డు సభ్యులు, తదితరులున్నారు.

మెటుపల్లి వార్త

# కొనుగోలు కేంద్ర సమస్యల, ధరణి పోర్టల్ సమస్యలు పరిష్కారించాలి

## -తహసీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్ ధర్నా

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

టిపిసిసి పిలుపు మేరకు మెట్‌పల్లి పట్టణ, మెట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ ర్యంలో మెట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్ శ్రేణులు గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకవచ్చిన ధరణి పోర్టల్ ద్వారా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారాని తెలిపారు. అసలు ధరణి పోర్టల్ యొక్క ముఖ్యోద్దేశం ఏమిటో ఎవరికి అర్థం కావడం లేదని ధరణి ద్వారా తప్పులు



సరిచేయాలి కాని తప్పులు సృష్టించ బడుతున్నా యన్నారు. అలాగే వడ్ల కొనుగోలులో అనేక అవకతవకలు జరుగుతున్న అధికారులు ఎందుకు నోరు విప్పడం లేదో తెలపాలన్నారు. రైస్ మిల్లర్లతో ప్రభుత్వం కుమ్మక్కై రైతుల నడ్డి విరుస్తున్నారాని తెలిపారు. అలాగే టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఋణమాఫీ ఎందుకు చేయడం లేదో తెలపాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏకకాలంలో ఋణ మాఫీ చేసిందని ఇప్పుడు లేకపో వడంతో రైతులు ఇబ్బందులు పడుతు న్నారాని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పట్టణా ధ్యక్షుడు జెట్టి లింగం, వెంపేట్ ఉపసర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్, నాయకులు సంతోష్‌రెడ్డి, నాయకులు గంగోని క్రాంతి కుమార్, జెట్టి లింగం, పిడుగు తిరుపతిరెడ్డి, సంతోష్‌రెడ్డి, బెజ్జారపు శ్రీనివాస్, అందె మారుతి, ముఖీం, ఆఫీజ్, తుమ్మల లింగారెడ్డి, రాజిరెడ్డి, బొడ్ల ఆనంద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌ను సందర్శించిన పాలక వర్గం

రామడుగు ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను గురువారం రామడుగు గ్రామ సర్పంచ్ పంజాల ప్రమీల జగన్‌మోహన్‌గౌడ్, వార్డు సభ్యులు శ్రీనివాస్, కాంతయ్య, మోయిజ్, లత, ఎల్లమ్మ, సుభద్ర, ఎల్లయ్య, అనిల్ పంచాయితికార్యదర్శి రేవంత్‌రెడ్డి కలిసి సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాల పరిసరాలను టాయిలెట్స్ లను మద్యాహ్న బోజనంను పరిశీలించి ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. మద్యాహ్న బోజనం చేసే వంట కార్మికులు వంట గది లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని వారు పాలకవర్గం దృష్టికి తీసుకువెళ్లగా వంటగదిని వారం రోజులలో తాత్కలికంగా పూర్తి చేస్తామని సర్పంచ్ ప్రమీల జగన్‌మోహన్ గౌడ్ హామీ ఇచ్చారు. అనంతరం అంతర్జాతీయ టాయిలెట్స్ దినోత్సవం సందర్బంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్పంచ్ పంజాల ప్రమీల జగన్‌మోహన్ గౌడ్ బహుమతులు ప్రధానం చేశారు.

## మనస్థాపానికి గురై యువకుడి ఆత్మహత్య

రామడుగు ప్రభాతవార్త:

మనస్థాపానికి గురై యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం సంఘటన మండలంలోని వేలిచాల గ్రామంలో గురువారం చోటు చేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన గసిగంటి శివ (23) గత కొద్దికాలంగా ఉద్యోగం లేదని మనోవేదనకు గురవుతున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం తల్లి కూలీపనికి వేళ్లడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో సాయంత్రం ఉరివేసుకునిఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయ నిర్మాణానికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలో నూతనంగానిర్మిస్తున్న జ్ఞాన సరస్వతిఆలయ నిర్మాణానికి చొప్పదండి పట్టణానికి చెందిన విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయులు సోమ మల్లారెడ్డి అనసూయ దంపతులు విరాళాన్ని అందించి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు జ్ఞాన సరస్వతిఆలయ ప్రాంగాణంలో ఉప ఆలయంగా నిర్మిస్తున్న పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం ఒక లక్ష ఒక వంద పదహారు రూపాయలను ఆలయ నిర్వాహకులకు అందించారు. ఈ సందర్బంగా నిర్వహకులు మాట్లాడుతూ డిసెంబర్ 6 నుండి 9 వరకు ఆలయ ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని దాతలు ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు.డిసెంబర్ 6న నగర సంకీర్తన, 7న విశ్వక్సేనవిది, అగ్నిప్రతిష్ట, సర్వదేవత ఆహ్వానం, దీక్షా స్వీకారం, మహదీపస్థాపన, 8న సహస్రదీపాలంకరణ, నిత్యపూర్ణహుతి, బలిహరణం, తీర్థప్రసాద వితరణ, 9న జ్ఞాన సరస్వతి దేవిప్రతిష్టం, కుంబాభిషేకం నిర్వహిస్తామని తెలిపారు. డిసెంబర్ 8న ప్రత్యేకంగా 108 హోమ గుండలతో దంపతులతో సరస్వతి లక్ష్మి హోమాన్ని నిర్వహిస్తున్నామని ఇందులో పాల్గొనే దంపతులు 3116 రూపాయలు చెల్లించి టికెట్టును పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, సంబోజి శేఖర్, గుర్రం ఆనందరెడ్డి, నేవూరి ప్రేమ్‌సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అగ్నిపథ్‌పై అవగాహన సదస్సు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం అగ్నిపథ్ కార్యక్రమంలో భాగంగా అగ్నివీర్ వాయుసేన ద్వారా ఉద్యోగాలలో చేరటానికి విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ డా.చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ ఉత్తర భారతదేశంలో విద్యార్థులు వాయుసేన, మిలిటరీ, నావికా దళాల్లో అదికంగా చేరుతున్నారాని, అదే దక్షిణ భారతదేశం రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల నుంచి డిగ్రీ చదువుకున్న విద్యార్థులు చేరడానికి ఆసక్తి చూపడం లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మాత్రమే అగ్నిపథ్ కార్యక్రమంలో భాగంగా వాయుసేనలో ఉపాధి అవకాశాలు పొందడానికి అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆగ్నిపథ్ కో ఆర్డినేటర్ బిల్ల రాజేంధర్ మాట్లాడుతూ ఆగ్నిపథ్‌లో భాగంగా విద్యార్థుల పేర్లను అన్‌లైన్‌లో నమోదు చేస్తామని దీని ద్వారా ఉన్నత విద్యాశాఖ నుంచి విద్యార్థుల మెయిల్‌ఐడికి విజా ్ఞనానికి సంబంధించిన సమాచారం నేరుగా అందుతుందని తెలిపారు. అనంతరం పలువురు ఉపన్యాసకులు మాట్లాడుతూ ఒకసారి వాయుసేనలో చేరిన విద్యార్థులకు అందులోనే ప్రమోషన్లు ఉంటాయని 5సం.లు, 10సం.లు, 15సం.ల వరకు తమసేవలను వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. ఈ అవగాహన సదస్సులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉపన్యాసకులు మధుబాబు, గట్టయ్య, వెంకన్న, శరణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఐక్యూ మైండ్స్ సిఈవో

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముషారప్ ఆలీని మెట్‌పల్లి ఐక్యూ మైండ్స్ సిఈఒ, యువ చైతన్య ఫౌండేషన్ యాసిన్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐక్యూ మైండ్స్ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉపాధి అవకాశాలపై అభినందనలు తెలిపారు. విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అందించడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తుండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఐక్యూ మైండ్స్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను కొనియాడారు. భవిష్యత్‌లో విద్యార్థులకు, యువతకు ఉపాధి శిక్షణ మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ మైండ్స్ నిర్వహకులు, పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్ రద్దు చేయాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



రాష్ట్రంలో ధరణి పోర్టల్‌తో రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఇట్టి పోర్టల్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో గురువారం నిర్వహించారు. అనంతరం కొనుగోలు కేంద్ర సమస్యలను, దరణి పోర్టల్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల సుజిత్‌రావు మాట్లాడుతూ ధరణి పోర్టల్‌ను రద్దు చేసి పాత పద్దతిని కొనసాగించాలని, టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఋణమాఫీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులు కష్టపడి పండించిన వడ్ల కొనుగోలులో మిల్లర్ల దోపిడిని టిఆర్ఎస్ ప్రభుత్వం ఆరికట్టాలని డిమాండ్ చేశారు. వడ్ల కొనుగోలు పేరుతో మిల్లర్లు తాలు, తప్ప పేరుతో దొచుకుంటున్నారాని తెలిపారు. విత్తన రాయితీ, డ్రిప్పు, స్ప్రి ంకర్ సిస్టంపై కల్పించే రాయితీ ప్రభుత్వం నిలిపివేసిందని తెలిపారు. నిషేధిత జాబితాలో పొరపాటున నమోదైన భూములను పరిష్కరించాలని, అన్‌లైన్ భూములకు పట్టాలిచ్చే హక్కు కల్పించాలన్నారు. రైతులకు కా ంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులురుత్త నారాయణ, ఏఆర్ ఆక్బర్, లోక ప్రతాప్, మామిడి రాజశేఖర్‌రెడ్డి, నర్సయ్య, రాకేష్‌రాజు, రాజేంధర్, బైండ్ల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ, గీతాకార్మికుల సమస్యలను పరిష్కారించాలి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



గౌడ సంఘ సభ్యుల, గీతాకార్మికుల సమస్యలు పరిష్కారించాలని కోరుతూ పట్టణంలోని కీర్తి ఫంక్షన్ హాల్‌లో నేడు చేపట్టనున్న గౌడ గీతా కార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం గౌడ గీతా కార్మికుల గౌడ గర్జనను నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొన్నం తిరుపతిగౌడ్ మాట్లాడుతూ రైతు భీమా తరహాలోనే గీతాకార్మికులకు కూడా ప్రత్యేక భీమా కల్పించాలని, ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి పడి మృతి చెందితే కుటూంబానికి రూ.10లక్షల ఆర్థిక సాయం, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, అంగవైకల్యం పొందిన గీతాకార్మికునికి రూ.5లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. గీతాకార్మికుడి ఉపాధి పొట్టగొడుతున్న చీప్ లిక్కర్‌ణు బంద్ చేయాలని ప్రతి గీతాకార్మికుడికి ద్విచక్ర వాహనం అందజేయాలని, నీర డిపోలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ గౌడ సంఘ సభ్యులు, గీతాకార్మికులు పాల్గొన్నారు.

# ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని నిరసన

**- తహాశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు**



హుజూరాబాద్, ప్రభాతవార్త :
ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక తహాశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తహాశీల్దార్ కోమల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. మండల అధ్యక్షులు కొలుగూరి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ... ధరణి వెబ్‌సైట్ పేరుతో భూరికార్డులను నిర్వహించే భాద్యత విదేశి కంపెనీకి అప్పజెప్పడాన్ని వ్యతిరే కిస్తున్నామన్నారు. నిజాం కాలం నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు భూమి రికార్డుల నిర్వాహణ పూర్తి సిసిఎల్ఎ అధీనంలో ఉండేవి ప్రస్తుతం కూడా అదే విధానాన్ని అమలు చేసి ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిషేధిత జాబితాలో ఉంచిన ప్రతి గుంటని జాబితా నుండి తొలగించి గ్రామ పంచాయితీ సభలో అయా గ్రామాల భూ వివాదాలను వెంటనే పరిష్కరించాలని కోరారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు, హుజూరాబాద్ నియోజక వర్గ ఇంచార్జ్ బల్మూరి వెంకట్ అదేశాల మేరకు తహాశీల్దార్ కార్యాలయం ఎదుట అందోళన కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఏలేటి సుశీల, పట్టణ మహిళ అధ్యక్షురాలు పుష్పలత, సోషల్ మీడియా నియోజకవర్గ ఇంచార్జీ మిడిదొడ్డి రాజు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అఫ్సర్, సీనియర్ నాయకులు రఘుపతి, కిరణ్‌రెడ్డి, శ్రీనివాస్, సురేష్, రవీందర్, రమేష్, నరేష్, రమేష్, విష్ణు, వేణుగోపాల్, సాంబయ్య, రత్నకార్ సిరాజ్, మధు, రాజు, సలీం, భాస్కర్, మహిళా నాయకురాలు మల్లీశ్వరి, లావణ్య, కరీమా తదితరులు పాల్గొన్నారు.

## వేదురుపల్లి రోడ్డు మరమ్మత్తులు చేపట్టండి

**-జిల్లా ఆర్ అండ్ బీ అధికారికి బీజేపీ నాయకుల వినతి పత్రం అందజేత**

మానకొండూర్,ప్రభాతవార్త :



మానకొండూరు నుండి వేగురుపల్లి గ్రామం వరకు వెళ్లే ప్రధాన రోడ్డు పూర్తిగా ధ్వంసం అయి ప్రయాణీకుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రహదారికి మరమ్మత్తులు, రోడ్డు విస్తరణ చేపట్టాలని బీజేపీ మానకొండూర్ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో జిల్లా ఆర్ అండ్ బీ అధికారికి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ వేగురుపల్లి నుండి మానకొండూరు మండల కేంద్రానికి వేళ్లే ప్రధాన రహదారిపై గుంతలు పడి వాహనదారులకు పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని జిల్లా అధికారులు స్పందించి సాధ్యమైనంత త్వరగా వేగురుపల్లి రోడ్డు మరమ్మత్తు చేపట్టాలని కోరారు. అలాగే మండలంలోని అన్నారం రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కాల్వ చిరంజీవి, మండల ప్రధాన కార్యదర్శులు పొన్నాకుల శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షులు భాషాబోయిన ప్రదీప్ యాదవ్, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు మార్కొండ రమేష్‌పటేల్, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు వ్యాట లక్ష్మారెడ్డి, నాయకులు ఎండి షకీల్, బల్ల అంజి, కుమార్, బలాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ఈటల

హుజూరాబాద్, ప్రభాతవార్త :



పట్టణం లోని కొత్తపల్లిలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కొత్తపల్లిలోని గూళ్ళ అఖిల, గూళ్ళ శివకృష్ణ, గూళ్ళ శివాజీ, గూళ్ళ లక్ష్మీలు మృతి చెందగా వారి కుటుంబ సభులను ఆయన పరామర్శించారు. ఆయన వెంట కౌన్సిలర్ ఫైళ్ళ వెంకట్‌రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, బిఆర్ గౌడ్, పోతుల సంజీవ్, కొమ్ము అశోక్, గంట సంపత్, మదుర రమేష్ ఉన్నారు.

## హమాలీ కార్మికులకు టీ షర్టు పంపిణీ

ఎలిగేడు,ప్రభాతవార్త :
జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామానికి చెందిన హమాలీ కార్మికులు జూలపల్లి జెడ్పటిసి కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు బొద్దల లక్ష్మన్‌ను టీ షర్టు కావాలని కోరగా వెంటనే స్పందించి మండల అధ్యక్షుడు చాతల కాంతయ్య,కుంట రాజేశ్వర్‌రెడ్డి ద్వారా గురువారం గ్రామంలో హామలీ కార్మికులకు టిషర్ట్స్ అందించారు. అడిగిన వెంటనే టీషర్ట్స్ అందించిన జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌కు హామీలీ కార్మికుల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు,కొప్పుల అజిత్,రైతులు హమాలీలు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

**-డీసీసీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్**
**-తహసీల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నిరసన...**

మానకొండూర్,ప్రభాతవార్త :



2014ఎన్నికల్లో రైతులకు ఒకేసారి లక్ష రూపాయల ఋణమాఫీ చేస్తామని ఇచ్చిన మాటను మరిచిపోయి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులను మోసం చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి(డీసీసీ)తాళ్లపల్లి సంపత్‌గౌడ్ అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర రైతాంగ సమస్యలపై మానకొండూర్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన చేపట్టిరు. ఈ సందర్భంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి సంపత్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్రాచారి మాట్లాడుతూ...2014ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రైతులకు లక్ష పూపాయల ఋణమాఫీ ఒకేసారి కాకుండా ఆరు విడుదలలో చేయడంతో ఋణమాఫీ బ్యాంక్ వడ్డీలకే సరిపోతుందన్నారు. 2018ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన ఋణమాఫీ హామీ నాలుగు ఏండ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ఋణమాఫీ చేయకుండా ముఖ్యమంత్రి రైతులను మోసం చేస్తున్నాడని ఆరోపించారు. ప్రభుత్వం ఋణమాఫీ చేయకపోవడంతో బ్యాంకర్ల ఒత్తిడి తట్టుకోలేక రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూ రికార్డుల ప్రక్షాళన,ధరణి పోర్టల్ పేరుతో ప్రభుత్వం చేపట్టిన భూ సంస్కరణల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఎంతోమంది రైతుల భూ సమస్యలు పరిష్కారం కాక ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పటికి ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ఐకేపీ సెంటర్లలో తూకం వేసిన తర్వాత మళ్లీ మిల్లర్లు తరుగు పేరుతో బస్తాకు రెండు కిలోలు కోత విధుస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నా స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం తహసీల్దార్ లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చలిగింటి సంపత్, పెంచాల రాజయ్య, రామిడి తిరుమల్‌రెడ్డి, మీస సత్యనారాయణ, సాయిరి దేవయ్య, ఎడ్ల భద్రయ్య, బందెల మహేందర్, బకారపు శ్రీనివాస్, వరహాల చారి, గోపాల్ రెడ్డి, అపరాజు శ్రీనివాస్‌రావు, బకారపు రమేష్, మొగిలి, పిట్టల సత్తయ్య, పాశం కనుకయ్య, సీత కనుకయ్య, రావుల రవి, కొండ్ర సురేష్, మాషం రామకృష్ణ, ముక్కెర సతీష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ధరని పోర్టల్ ను రద్దు చేయాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



ధరణి పోర్టల్ వ్యవస్థను రద్దు చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు సుల్తానాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద నుండి ర్యాలీగా వెళ్లి తహసీల్దారుకు వినతి పత్రం సమర్పించారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నాయకత్వంలో చేపట్టిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ కేసీఆర్, టీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు, అనాలోచితమైన ధరణి పోర్టల్ తప్పుడు విధి విధానాలకు,ఏకకాలంలో మాఫీ చేస్తామన్న రైతు ఋణమాఫీని అమలు చేయకపోవడం, పూర్తిస్థాయిలో ఆగిపోయిన రైతుల సబ్సీడీ పరికరాలు, విత్తనాల విషయంలో రైతులకు ఉచితంగా అందజేస్తామన్న యూరియా విషయంలో, ఆరుగాలం కష్టపడే కౌలు రైతులకు రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతులను పూర్తిస్థాయిలో ఇబ్బందులకు గురి చేస్తున్న ఈ దగాకోరు టీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరికి నిరసనగా కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడ్డి మందు అమ్మకాలపై అవగాహన సదస్సు

సుల్తానాబాద్,ప్రభాతవార్త :



రామగుండం పోలీస్ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు పెద్దపల్లి, రామ గుండం పోలీస్ కమీష్నరేట్ పెద్దపల్లి జోన్ సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిథిలోని ఫర్టిలైజర్ షాప్ యజమానులకు అవ గాహన సదస్సు కార్యక్ర మాన్ని నిర్వహించారు. గడ్డి మందు కొనుక్కొని వెళ్లి ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు ఈ మధ్యకాలంలో చాలా జరుగుతున్నాయని దానికి సంబంధించి షాప్ యజమానులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఎవరైనా వ్యక్తులు ఫర్టిలైజర్ షాప్ కు వచ్చి గడ్డి మందు కావాలని అడిగినట్లయితే వారి వివరాలు తెలుసుకుని నమోదు చేసుకోవాలని, వారికి సంబంధించిన వారికి సదరు వ్యక్తి గడ్డి మందు కొనడానికి వచ్చాడని, మందు వారికి అవసరమా? కాదా? అనే సమాచారం తెలుసుకొని, సంబంధించిన వివరాలు కూడా నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఇలా చేస్తూ రికార్డ్స్ మెయింటైన్ చేసినట్లయితే విలువైన ప్రాణాలను కాపాడి, వారి కుటుంబం రోడ్డుపాలు కాకుండా మీరు పరోక్షంగా సాయం చేసిన వారవుతారని, తప్పనిసరిగా వివరాలు నమోదు చేస్తూ రికార్డ్స్ మెయింటైన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఉపేందర్‌రావు, వినీత, ఫెర్టిలైజర్స్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

## ఎలిగేడు ఎంపీపీ ఎస్ ఎస్ పాఠశాల తనిఖీ చేసిన ఎఫ్ఎల్ఎం బృందం

ఎలిగేడు,ప్రభాతవార్త :
విద్యార్థులకు అర్థమయ్యే బోధన పద్ధతిలో విద్యను అందించాలని ఈడీ మధుసూధన్‌రెడ్డి,జగదీశ్వర్ రెడ్డిలో అన్నారు. గురువారం ఎలిగేడు మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలను సందర్శించారు. లిప్రాసి న్యూమెర్సిలో భాగంగా గణితం ఇంగ్లీష్ క్లాసులను పరిశీలించి సలహాలు సూచనలు అందించారు. వీరి వెంట కాంప్లెక్స్ హెచ్ఎం జీవన్‌రెడినడ,ఎంపీపీ ఎస్‌హెచ్ ఎం జ్ఞానేశ్వర్,లావణ్య ఉన్నారు.

# పేదల సంక్షేమమే సిఎం కేసీఆర్ లక్ష్యం

- తల్లి గర్భం నుండి వివాహం వరకు ఆడపిల్లల బాధ్యత ప్రభుత్వానిదే
- సంక్షేమ పథకాలు అర్హులందరి దరిచేరాలి - అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పేదల సంక్షేమానికి సిఎం కెసిఆర్ నూతన పథకాలు ప్రవేశపెట్టి వారి దరి చేరడానికి ఎంతో కృషి చేస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల అర్బన్ మండలానికి చెందిన 15 మంది ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరైన 15 లక్షల రూపాయల విలువగల చెక్కులను,16 మంది లబ్దిదారులకు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన 6 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్దిదారులకు జగిత్యాల టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్పర్సన్ దావ వసంతసురేష్.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి అన్నివర్గాల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని అన్నారు.తల్లిగర్భం నుండి మొదలుకొని ఆడపిల్ల పెళ్లి అయ్యే వరకు ప్రభుత్వం తోడుగా ఉంటుందన్నారు.మాతాశిశు రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు.రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సిఎం కెసిఆర్ ముఖ్య లక్ష్యమని అన్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్ అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని అన్నారు.దేశంలో పలు రాష్ట్రాలు తెలంగాణ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని అన్నారు. పేదల సంక్షేమ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజాసంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని,దీనిలో భాగంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి,షాదీమూబారక్ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని అన్నారు.సిఎం కెసిఆర్ పేదింటి ఆడబిడ్డలకు సొంత మేనమామగా,అన్నగా ఎంతో మంది పేద కుటుంబాలకు పెండిళ్ల భారాన్ని తగ్గిస్తున్నారని ఆయన అన్నారు.ఆడబిడ్డ వివాహానికి ఆర్థికంగా ఆదుకొని ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు.ప్రతీ పేదింటి ఆడబిడ్డకు పెళ్లికానుకగా 1 లక్ష రూపాయలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ సర్కార్ మాత్రమే అమలు చేస్తుందని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం,కెటిఆర్ కిట్ మొదలుకొని గురుకుల పాఠశాలలు,ఆరోగ్య లక్ష్మి,షీటీమ్స్ ఆడపిల్ల పెండ్లి చేసేవరకు ఇంట్లో పెద్దన్నగా ఎంతో మంది పేద కుటుంబాలకు అండగా కేసిఆర్ నిలిచారని అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు అమల్లోకి వచ్చిన తర్వాత బాల్య వివాహాల సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందని, చట్టబద్దంగా వివాహాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మహేష్,ఎఎంసి చైర్మెన్ రాధరవీంధర్రెడ్డి,అర్బన్,రూరల్ మండలం రైతుబంధు సమితి కన్వీనర్లు జుంబర్తి శంకర్,మాజీ ఎఎంసి చైర్మన్ దామోదర్రావు,ప్యాక్స్ వైస్ చైర్మన్ సురేంధర్,యూత్ అధ్యక్షుడు శేఖర్, సర్పంచులు, ఎంపిటిసిలు, ఉప సర్పంచ్లు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ పంచాయతీ అవార్డుపై సమీక్ష





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు మంద మకరంద్ నేషనల్ పంచాయతీ అవార్డుపైన సమీక్ష నిర్వహించారు.ఐఎంఏ హాల్నందు గురువారం నేషనల్ పంచాయతీ అవార్డుపైన మండలాల వారిగా ఎంపిడివోలు,ఎంపిఓలు 9 అంశాలపై క్షేత్రస్థాయి పరిశీలన చేసిన అంశాలపైనా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు మంద మకరంద్ సమీక్షించి తగిన సూచనలు ఇచ్చి నేషనల్ పంచాయతీ అవార్డ్స్ వెబ్ పోర్టల్లో పొందు పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నరేష్, డిఎల్పిఓలు,డిపిఎం సాంబశివ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి డాడ్జ్బాల్ పోటీలకు గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** యైటింక్లయిన్కాలనీలోని అబ్దుల్ కలాం స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి డాడ్జ్ బాల్ పోటీల్లో పెద్దపల్లికి చెందిన గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. 8వ తరగతికి చెందిన బొజ్జ అక్షర, కూన వరుధి, మారం శ్రావ్య, 7వ తరగతికి చెందిన బండి సాత్విక్, గుగ్గిళ్ల రవికిరణ్లు మైసూర్లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజీయుద్దీన్, పిఇటిలు స్రవంతి, నవీన్ ఉన్నారు.

## మైనర్లు, మహిళలు బెల్టు దుకాణాలు నిర్వహిస్తున్న వైనం

- చోద్యం చూస్తున్న ఆధికారులు



**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** మండలంలోని ఓ గ్రామంలో బెల్ట్(మద్యం) దుకాణం యాజమాని కొడుకు ఓ మైనర్ బాలుడు నిర్వహిస్తున్నాడు. అలాగే మరో గ్రామంలో మహిళ నిర్వహిస్తున్న సంగతి ఆధికారులకు తెలిసిన ఆధికారులు మాములుగా తీసుకుంటున్నారానే విమర్శలు మండలంలో జోరుగా వినిపిస్తున్నాయి. మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాధికార వేలం పాటలు పాడి చట్ట వ్యతిరేకంగా బెల్టు దుకాణాలు పొంది అమ్మకాలు జరుపుతున్నారు. ఈ బెల్టు దుకాణాలకు ప్రభుత్వ అనుమతి పొందిన మద్యం దుకాణాల నుంచి మద్యం సరఫరా కావడం గమనార్హం. ఈ విషయం సంబంధిత శాఖ అధికారులకు తెలిసిన పట్టించుకోవడం లేదనే విమర్శలు సైతం మండలంలో వినిపిస్తున్నాయి. అధికారులు చూసి చూడనట్లు ఉండడానికి ప్రధాన కారణం ఆధికంగా మద్యం అమ్మకాలు జరగాలని, తమకు నిర్ధేశించిన బెల్టు దుకాణాలను చూసి చూడనట్లుగా వదిలేస్తూ అనాధికారంగా బెల్టు దుకాణాలను ప్రోత్సాహిస్తున్నట్లు సమాచారం. బెల్టు దుకాణాలను మైనర్, మహిళలు విక్రయిస్తున్న పట్టించుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటనేది బహిరంగ రహస్యం. నాటుసారాపై దాడులు నిర్వహించి బైండోవర్ చేస్తూ జరిమానాలు విధిస్తున్న అధికారులు బెల్టు దుకాణాలను చూసి చూడనట్లు ఉదాసీనంగా వ్యవహరించడంపై అంతర్యం ఏమిటి అనేది అధికారులకు ఎరుక . బెల్టు దుకాణాలు గ్రామం మధ్యలో ఉండడంతో జనజీవనానికి ముఖ్యంగా మహిళలకు తీవ్రంగా అసౌకర్యం ఏర్పడుతుంది. ఇదంతా ఆధికారులకు తెలిసిన నిమ్మకు నీరేత్తినట్లుగా వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. ఇకనైనా సంబంధితా శాఖ ఉన్నతాధికారులు బెల్టు దుకాణాలపై ప్రత్యేకంగా దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు. కాగా ఇట్టి విషయమై ఎక్సైజ్ సిఐ రాధను వివరణ కోరేందుకు ఫోన్ చేయగా స్పందించకపోవడం గమనార్హం.

## నూతన కమర్షియల్ షాపింగ్ కార్యాలయ భవనంను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మెట్పల్లి - ప్రభాతవార్త :** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నూతనంగా రెండు కోట్ల 95లక్షలతో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు నూతన కమర్షియల్ షాపింగ్ కార్యాలయ భవనంను గురువారం ప్రారంభించారు. అనంతరం జాడి అమాలి దడువాయి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్ కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం ఒక కోటి 95లక్షల కమర్షియల్ షాపింగ్ మొదటి అంతస్థులో నూతన కార్యాలయ భవనం కోసం ఒక కోటిరూ.లతో మొత్తం రెండు కోట్ల 95లక్షలతో నూతన పనుల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని పనులు ప్రారంభించామని ఇట్టిపనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్తో మాట్లాడినట్లు తెలిపారు. త్వరత్వరగా కాంప్లెక్స్ కార్యాలయ భవనాలు పూర్తి అవుతాయని దీని ద్వారా మార్కెట్ కార్యాలయానికి రాబడి పెరుగుతుందని అలాగే రైతుల సౌకర్యార్థం మార్కెట్ యార్డులో అన్ని సౌకర్యాలు కల్పించబడునని తలెఇపారు. గత పాలనలో మార్కెట్ యార్డులో జరగని అభివృద్ధి టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని సిఎం కెసిఆర్ రైతులపై అత్యధిక గౌరవంతో చేపడుతున్నారాన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్చైర్మెన్ చంద్రశేఖర్రావు, డిఎంఓ ప్రకాష్, డిఈ మునిందర్, కార్యదర్శి రమణ, కౌన్సిలర్లు కిషోర్, సహదేవ్, పురుషోత్తం, గంగాధర్, బుచ్చిరెడ్డి, సుధాకర్గౌడ్, రాయల్ నాయక్, నరసింహులు, విష్ణు, నవీన్, జీవన్రెడ్డి, రాజేశ్వర్గౌడ్, జాడు, హమలీలు పాల్గొన్నారు.

## నిధుల నిరీక్షణకు తెర

మొదటి పేజీ తరువాయి...

కేంద్ర ప్రభుత్వం జనాభా ప్రతిపాదికన అందజేసే నిధులను విడుదల చేయడంతో కొంత వరకు పంచాయతీలకు ఊరట లభించింది. ప్రతి మనిషికి కేంద్ర ప్రభుత్వం రూ.164లు చొప్పున నిధులను కేటాయించింది. కోనరావుపేట మండలం 28 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఎనిమిది నెలలుగా పంచాయతీలకు నిధులు రాకపోవడంతో సిబ్బంది జీతాలు, ట్రాక్టర్కు డిజీల్ మెంటెన్స్ కోసం సర్పంచ్ ఇబ్బందులు పడ్డారు. అదేవిధంగా గ్రామాల్లో చెపట్టిన పలు అభివృద్ధి పనుల కోసం చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఒక నెలకు సంబంధించిన నిధులు మాత్రమే ట్రయల్ రన్గా నేరుగా పంచాయతీలకు ఖాతాల్లో జమ చేసింది. విడుదలైనా నిధులను నిబంధనలకు మేరకు పంచాయతీలు వినియోగిస్తే మిగిలిన నెలలకు సంబంధించిన నిధులు విడుదల చేయనున్నట్లు తెలిసింది.గతంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు గ్రామ పంచాయతీలకు ఇవ్వకుండా ఇతర అసరాలకు వినియోగించి, తర్వాత పంచాయతీలకు చెల్లించేది. దీంతో పంచాయతీలు ఆర్థిక ఇబ్బందులు పడుతుండేవి. అభివృద్ధి పనులు చేపట్టలేక, పంచాయతీ సిబ్బంది జీతాలు ఇవ్వలేక సర్పంచ్లు అవస్థలు పడేవారు. వీటిన్నింటిని దృష్టిలో పెట్టుకోని,15వ ఆర్థిక సంఘం నిధులు నేరుగా పంచాయతీ ఖాతాల్లో జమా చేసేలా ప్రత్యేక కాఖాతాల్లో తెరిపించింది. మార్చి నెల నిధులు ట్రయల్గా జమ చేసింది.ఆరు నెలల క్రితమే సర్పంచ్,ఉపసర్పంచ్లతో గ్రామ పంచాయతీల వారిగా ప్రత్యేక బ్యాంక్ ఖాతాలను తెరిచారు. సర్పంచ్,ఉప సర్పంచ్లకు వేర్వేరుగా డిజిటల్ సిగ్రేచర్ కీ(డీఎస్కే) కూడా అందజేసింది. ఈ నూతన విధానంతో నిధులు ఆయా ఖాతాల్లోకి సక్రమంగా చేరుతున్నాయా లేదా అనే విషయం పరిశీలించేందుకు మార్చి నెలకు సంబంధించిన నిధులనే పంచాయతీల ఖాతాల్లో జమ చేసింది. గతంలో గ్రామ పంచాయతీ పరిధిలో చేసిన పలు అభివృద్ధి చేసిన పనుల బిల్లుల కోసం ఎదురుచూసే పరిస్థితి నెలకొనేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయింది. గతంలో చేసిన పనుల బిల్లులు డ్రా చేసుకునేందుకు చెక్కులు బ్యాంకుల్లో వేస్తే ఫ్రీజ్ అయ్యే పరిస్థితి ఉండేది. కానీ నేరుగా ఖాతాల్లో జమ కావడంతో డ్రా చేసుకువీలుకులుంది.

**ఎనిమిది నెలల నిధులు విడుదల చేయాలి : గోపు పర్శయ్య, సర్పంచ్ల ఫోరం మండలాధ్యక్షుడు కోనరావుపేట**

పంచాయతీల్లో సిబ్బంది జీతాలు ఇవ్వలేక అవస్థలు పడే పరిస్థితి నెలకొంది. ఎమినిది నెలలుగా నిధులు లేక పనుల చేసేందుకు చాలా ఇబ్బందులు పడ్డాం. కేంద్రం ట్రయల్గా మార్చి నెల నిధుల పేరుతో విడుదల చేయడం సంతోషంగా ఉన్నప్పటికి, మిగితా నెలల నిధులు కూడా వెంటనే విడుదల చేయాలి.అప్పుడే పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేయడంతో పాటు సిబ్బంది జీతాల వెతలు తీరనున్నాయి.వెంటనే కేంద్ర ప్రభుత్వం సర్పంచ్ల కష్టాలను దృష్టిలో పెట్టుకోని మిగితా నిధులను వెంటనే పంచాయతీలకు విడుదల చేయాలి.



# రైతు వ్యతిరేక విధానలపై కాంగ్రెస్ నిరసన

- కౌలు రైతులకు రాయితీలు కల్పించాలి
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పాలసీని అమలు చేయాలి
- ధరణి వ్యవస్థను రద్దుచేయాలి : మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**రామగిరి, నవంబర్24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, ప్రజల, రైతుల సమస్యల తక్షణ పరిష్కారించాలని డిమాండ్‌లో భాగంగా టీపీసీసీ, ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాలతో రామగిరి మండల తాహసీల్దార్ కార్యలయం ముందు గురువారం ఒక రోజు నిరసన కార్యక్రమంను పెద్ద ఎత్తున రామగిరి కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమంను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మండల అధ్యక్షులు తోట చంద్రయ్యల ఆధ్వర్యంలో నిర్వహించారు. కాగా ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, ప్రజల, రైతుల సమస్యలతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులు నిత్యం ఇబ్బదులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రలో ఉన్న రైతులు అనేక సమస్యలు పడుతున్నారని వేంటనే కౌలు రైతుల చట్టం అమలు చేయాలని, కౌలు రైతులందరిని గుర్తించి వారికి అన్ని ప్రభుత్వ పరంగా పథకాలు, రాయితీలను అందించాలన్నారు. వేంటనే 2004లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన పాలసీని అమలు చేయాలన్నారు. ప్రతి ఎకరా సర్వే చేసి రైతుల భూమి విస్తీర్ణాన్ని నిర్ధారించి, రాష్ట్ర శాసన సభలో ప్రవేశ






పెట్టి భూమి టైటిల్ గారంటి చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా అనేక మంది రైతులు నష్టపోతున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టు ముంపు రైతులను తక్షణమే ఆదుకోవాలని, మళ్ళీ కాళేశ్వరం వల్ల నష్టం జరుగకుండా శాశ్వత పరిష్కారం చూపించాలన్నారు. 2006లో తెచ్చిన అటవి భూముల హక్కు చట్టం ప్రకారం వేంటనే అందరికీ భూమి హక్కును కల్పించాలన్నారు. అదే విధంగా నిషేధిత జాబితాలో ఉన్న ప్రతి గుంట భూమితో అనేక మంది ప్రజలు ఇబ్బదులు పడుతున్నారని, వేంటనే నిషేధిత జాబితా నుంచి తొలగించి ఆయా గ్రామా పంచాయితీ సభలో వివాదాలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. తమ గత ప్రభుత్వ హయంలో పేదలకు అసైన్డ్ చేసిన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి పట్టాదారుకు ఉండే హక్కును పూర్తి స్థాయిలో సవరణలు చేసి కల్పించి పేదలకు న్యాయం చేయాలన్నారు. ధరణి వైబ్‌సైట్ పేరుతో భూ రికార్డులను నిర్వహణను విదేశీ కంపెనీకి అప్పజేప్పడం మానుకొని వేంటనే ధరణి వ్యవస్థను పూర్తిస్థాయిలో రద్దచేసి పాత (పద్దతిలోనే) చీఫ్ కమిషనర్ లాండ్ అడ్మినిస్ట్రేషన్ ఆధీనంలోని పూర్వ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, ప్రజల, రైతుల సమస్యల తక్షణ పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రంను రామగిరి తాహసీల్దార్ చల్లా రాంమోహన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలు చిందం మహేష్, కొప్పుల గణపతి, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యాలో పాల్గొన్నారు.

# నిబంధనలతో ధాన్యం తూకం వేయాలి

- కాంగ్రెస్ పాలనలో రైతులకు సకల సౌకర్యాలు: మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**మంథని, నవంబర్24, ప్రభాతవార్త:** నిబంధనల ప్రకారం ఐకేపి సెంటర్లో ధాన్యంను తూకం వేయాలని ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గురువారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే మంథని మున్సిపాల్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డును కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా రైతులతో కలిసి వారు తీసుకువచ్చిన ధాన్యంను పరిశీలించిన ఆయన వారి ఎవైన సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి రైతన్నలు పండించి తీసుకచ్చిన ధాన్యం తూకం నిబంధనల ప్రకారం వేయాలన్నారు. అదే విధంగా తూకం వేసిన మిల్లర్లతో సబంధం లేకుండా వేంటనే రశీదు అందించి, ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే ఊరుకోం అని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు సకల సౌకర్యాలు కల్పించి రైతులకు పెట్టుబడి వేయడం జరిగిందని, అదే విధంగా ఇచ్చిన హామీ మేరకు రైతు రుణాలు మాఫీ చేసామని అన్నారు. కాంగ్రెస్ పాలనలోనే రైతన్నలకు సకల సౌకర్యాలను కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వేంట మండల పార్టీ అధ్యక్షులు సెగ్గెం రాజేష్, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, ఒడ్నాల శ్రీనివాస్, బండారి ప్రసాద్, రావికంటి సతీష్, జంజర్ల శేఖర్, ముస్కుల సురేందర్ తదితరులున్నారు.

## పబ్లిక్ పార్క్‌ను సుందరీకరించాలి : జీయం టీవి రావు



**రామగిరి, నవంబర్24, ప్రభాతవార్త:** మండలంలోని సెంటినరికాలనీలో గల సింగరేణి పబ్లిక్ పార్క్‌ను తర్వగతిన సుందరీకరించాలని ఆర్జీ3 ఏరియా జనరల్ మేనేజర్ తన్నీరు వెంకటేశ్వరరావు గురువారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని పబ్లిక్ పార్క్‌ను సంబంధిత ఫారెస్ట్ డిజీయం బానోత్ కర్ణ నాయక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన పబ్లిక్ పార్క్‌లో కలియ తిరిగి ఇప్పట్టి వరకు చేసిన పార్క్ అభివృద్దిని పరిశీలించి పార్క్‌లో మిగిలి ఉన్న అభివృద్ధి, సుందరికరణ పనులను తర్వగతిన పూర్తి చేసి ప్రారంభంకు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వేంట సివిల్ ఎస్ఈ పద్మరాజు, సెక్యూరిటీ అధికారి ఇనుగాల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా మంత్రిని కలిసిన సెంట్రింగ్ మేస్త్రీ సంఘ సభ్యులు

**బుగ్గారం,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల శ్రీసాంబశివ నాగేశ్వర సెంట్రింగ్ మేస్త్రీ సంఘ సభ్యులు కరీంనగర్ మంత్రి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. సంఘ సభ్యులు మాట్లాడుతూ మండలంలో 250 మంది కార్మికులం ఉన్నామని,కార్మిక సంఘ భవనం నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతిపత్రం ద్వారా తెలిపారు.ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించి భవన నిర్మాణానికి నిధులు మంజూరుకై కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నక్క పెద్దిరాజు,ఉపాధ్యక్షుడు కొడిమ్యాల రాజన్న,గ్రామశాఖ అధ్యక్షుడు మాదాసు రాజన్న,ప్రధాన కార్యదర్శి విలాసాగరం ఆనందం, మక్క సుధాకర్,కేలేటి నగేష్, బొంతల శ్రీనివాస్,సుంకం విశ్వాస్, ఎర్రం శ్రీనివాస్,ఎర్రం దుబ్బయ్య, భారతపు శంకరయ్య, బీర్‌పూర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ నీటి సరఫరాను పరిశీలించిన చైర్‌పర్సన్



**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:** మిషన్ భగీరథ నీటి సరఫరా ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు.గురువారం అగ్రహారంలోని ఫిల్టర్ బెడ్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ,కమిషనర్ సమ్మయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ నీటి శుద్ధి చేసి మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా కార్మిక క్షేత్రంలో ప్రతి ఇంటికి అందుతున్నాయని అన్నారు.మిషన్ భగీరథ పైపులైను లీకేజీలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఫిల్టర్ బెడ్ శుభ్రంగా నిర్వహించుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, టిపిఎస్ అన్సారి, ఏఈ వరుణ్, వెంకటేష్, టౌన్‌ప్లానింగ్ అధికారి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ సాఫ్ట్‌బాల్ రిఫరీగా శ్రీ చైతన్య టెక్నో స్కూల్ పీఈటీ గౌతమ్

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:** జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు అంపైర్‌గా శ్రీ చైతన్య టెక్నో స్కూల్,కృష్ణానగర్ వ్యాయామ ఉపాధ్యాయుడు జి.గౌతమ్ ఎంపికయ్యారు.ఈ నెల 2022 నవంబర్ 25 నుండి 29 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూల్ జిల్లాలో జరిగే జాతీయ స్థాయి సబ్ జూనియర్స్ టోర్న మెంట్‌కి అంపైర్‌గా వ్యవహరిస్తున్నారు. జగిత్యాల జిల్లా నుండి జాతీయ స్థాయికి అంపైర్‌గా ఎంపికైన గౌతమ్‌ని పాఠశాల ప్రిన్సిపల్ సచిన్, డీన్ వంశీకృష్ణ, జిల్లా సాఫ్ట్‌బాల్ ప్రెసిడెంట్ మనోహర్, సెక్రటరీ చెన్న వెంకటేష్, పీఈటీలు మహేష్,అరుణ్,ప్రశాంత్,గంగాధర్ అభినందించారు.



# తొలగిన అడ్డంకులు

- నేరుగా పంచాయతీలకు కేంద్రం నిధులు - ఫ్రీజింగ్‌కు చెల్లు చీటి

**పాలకుర్తి, ప్రభాతవార్త:** ఎట్టకేలకు ఆరు నెలల అనంతరం పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల అయ్యాయి. ట్రయల్ బేసిస్‌లో జనాభా ప్రాతిపదికన కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసింది. నేరుగా పంచాయతీల ప్రత్యేక ఖాతాల్లో కేంద్ర ప్రభుత్వం నిధులను జమా చేసింది. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న సర్పంచ్‌లకు నిధులు రావడంతో ఊరట పొందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుంచి వచ్చే నిధులను పక్కదారి పట్టిస్తుందన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అన్ని గ్రామ పంచాయతీల్లో కొత్తగా బ్యాంకు ఖాతాలను తెరిపించి నేరుగా డబ్బులను జమా చేసే విధానాలకు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ నుంచి నేరుగా గ్రామ పంచాయతీలకు నిధులు వచ్చి చేరుతున్నాయి. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు ట్రయల్ బేసిస్‌లో వచ్చిన నిధుల వివరాలు ఇలా ఉన్నాయి. బామ్లా నాయక్ తండాకు 7,406 రూపాయలు, బసంతనగర్‌కు 42,077 రూపాయలు, ఎల్కలపల్లికి 5,141 రూపాయలు, ఇసాలతక్కళ్ళపల్లికి 30,334 రూపాయలు, జీడినగర్‌కు 35,759 రూపాయలు, గుడిపల్లికి 4969 రూపాయలు, గుంటూరుపల్లెకు 9,457 రూపాయలు, జయ్యారంకు 14,838 రూపాయలు, కన్నాలకు 5,803 రూపాయలు, కొత్తపల్లికి 12,908రూపాయలు, కుక్కలగుడూర్‌కు 26,482 రూపాయలు, పాలకుర్తికి 32,445 రూపాయలు, పుట్నూరుకు 20,512 రూపాయలు, రామారావుపల్లెకు 15,505 రూపాయలు, రాణాపూర్‌కు 18,311 రూపాయలు, వేంనూర్‌కు 8,400 రూపాయలను కేంద్ర ప్రభుత్వం ఆయా గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమా చేసింది.

**ఫ్రీజింగ్‌కు చెల్లు చీటి...:** మొన్న దాకా గ్రామ పంచాయతీల ఖాతాలు ఫ్రీజింగ్‌లో ఉండటంతో నిధులకు ఇబ్బందులు ఏర్పడి సర్పంచ్‌లు తలలు పట్టుకునే వారు. ఖాతాల్లో డబ్బులు ఉన్న ఇతర అవసరాలకు వాడుకోవడంతో ఖాతాలను మూడు, నాలుగు నెలల పాటు స్థంబింపజేసిన సందర్భాలున్నాయి. సమయానికి డబ్బులు అందక సర్పంచ్‌లు అప్పులు చేయాల్సిన పరిస్థితి కూడా తలెత్తింది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం నేరుగా గ్రామ పంచాయతీలకు డబ్బులు పంపిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీజింగ్ చేసే అవకాశం లేకుండా నేరుగా కొత్తగా తెరిచిన ఖాతాల్లో నిధులను జమా చేస్తుండటంతో పాలక వర్గాల్లో సంతోషం వ్యక్తం అవుతుంది. దీంతో వీధి దీపాల మరమ్మత్తుల, నెలవారి కిస్తీలు, పారిశుధ్య నిర్వహణకు నిధులు దోహద పడుతాయని సర్పంచ్‌లు అభిప్రాయ పడుతున్నారు. ఎట్టకేలకు కేంద్రం నిధులు విడుదల చేయడంతో సర్పంచ్‌లకు ఊరట లభించింది.

## ధరణి వెబ్‌సైట్‌ను రద్దు చేయాలి

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

ధరణి వెబ్‌సైట్‌ను రద్దు చేయాలంటూ తంగళపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. టిఆర్ఎస్ బడా నేతలకు రాష్ట్రంలో ఉన్న భూములను దోచి పెట్టేందుకే ధరణి పోర్టల్‌ను ప్రవేశపెట్టారని మండిపడ్డారు. ధరణితో జనాలంతా కొట్టుకు సచ్చే పరిస్థితి రాష్ట్రంలో కేసీఆర్ తెచ్చిండు అని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేస్తానని సీఎం కేసీఆర్ మాట తప్పాడన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రుణమాఫీ చేస్తుందని స్పష్టం చేశారు. ధరణి పోర్టల్ రద్దు చేయకపోతే కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్ర ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. పోడు భూముల సమస్యను పరిష్కరిస్తానని ప్రజలను మోసం చేస్తూ సీఎం కేసీఆర్ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌలు రైతులకు అండగా ఉంటామని చెప్పిన సీఎం కేసీఆర్ వారిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కౌలు రైతులకు కూడా రైతుబంధు, రైతు భీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ జె టోనీ, జిల్లా కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్లారెడ్డి, నర్సయ్య, మండల నాయకులు కటకం రాజశేఖర్, గుగ్గిళ్ల శ్రీకాంత్, బాలసాని శ్రీనివాస్, ముక్క వాసు, బండి పర్శరాములు, సలీం, నియోజకవర్గ యువజన అధ్యక్షులు చుక్క శేఖర్, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి మునిగల రాజు, యూత్ నాయకులు భరత్, ఆరెపల్లి బాలు, పయ్యావుల శ్రీకాంత్, సోషల్ మీడియా ఇంచార్జి అభినయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయాలి

**- రైతుల సమస్యలు పరిష్కారం చేఆయలని ఎమ్మార్వో కార్యాలయం ముందు కాంగ్రెస్ నిరసన**

*వేములవాడ, ప్రభాతవార్త :*

ఏకకాలంలో రైతుల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం రైతు సమస్యలు పరిష్కారం చేయాలని రెవెన్యూ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ధరణి పోర్టల్ లోపభూయిష్టంగా ఉందని వెంటనే పాత పద్దతిలో రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద తూకంలో నష్టం జరుగుతుందని వాపోయారు. తెలంగాణలో అభివృద్ది కుంటుపడిందని ఐటి, ఈడి, సిట్ దాడులతో ప్రజల దృష్టి మళ్లిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో రెండు పార్టీలకు గుణపాఠం చెపాలి ్సన అవసరం ఉందన్నారు. పోడు భూముల పట్టాలను గిరిజనులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 30వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో, డిసెంబర్ 5న జిల్లా కేంద్రంలో రైతుల సమస్యలపై నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. వెంటనే రైతులకు లక్ష రుణమాఫీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సాగరం వెంకటసా ్వమి, కాంగ్రెస్ నాయకులు చిలుక రమేష్, తూము మధు, ఖమ్మం గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## రైతును రాజు చేయడమే తెరాస ప్రభుత్వ లక్ష్యం

**- ఉమ్మడి మానాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన**

**- జడ్పిటిసి గట్ల మీనయ్య, ఫ్యాక్స్ చైర్మన్ ఏలెటి చిన్నారెడ్డి, సర్పంచ్ దెగావత్ సరిత తిరుపతి**

*రుద్రంగి, ప్రభాతవార్త :*

రైతును రాజు చేయడమే తెరాస ప్రభుత్వ లక్ష్యమని మారుమూల మానాల గ్రామంలో ప్రత్యేకించి సొసైటీ మంజూరు చేసి గిరిజనులు వరి ధాన్యం అమ్ముకోవడానికి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా వారి కష్టాలను చూసి ప్రత్యేకంగా మానాల సొసైటీ మంజూరు చేయడం వలన మాత్రమే ఈరోజు మారుమూల గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని జడ్పీటీసీ గట్ల మీనయ్య అన్నారు. గురువారం రుద్రంగి మండల ంలోని ఉమ్మడి మానాల గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక సర్పంచ్ సరిత తిరుపతి, ప్యాక్స్ చైర్మన్ ఏలేటి చిన్నారెడ్డి, వైస్ ఎంపీపీ భూమయ్య, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వార్డు మెంబర్లతో కలిసి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జడ్పిటిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాల్కొండ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో మానాల గ్రామానికి సొసైటీ మంజూరు కావడంతోనే ప్రతి గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, మానాల గ్రామం అంటేనే ప్రశాంత్‌రెడ్డికి ఎనలేని అభిమానమని పేర్కొన్నారు. తద్వారానే ప్రత్యేక సొసైటీ ఒక మానాల గ్రామానికి చ్చిఇ 8 గ్రామ పంచాయతీలలో ఐదు వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంబర్‌సింగ్, రుద్రంగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, రుద్రంగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యాంసుందర్, సర్పంచులు రమణ్య, మంగీలాల్, లలిత, రవి, ప్యాక్స్ సీఈవో రాజారాం, టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దేవ, నాయకులు గజన్, భూపతి, కోబల్, శ్రీనివాస్, తిరుపతి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## రైతుల సమస్యలను పరిష్కరించాలి

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అడ్లూరి**

*ధర్మపురి, ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులు అన్ని రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు.



ప్రభుత్వం రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రైతులకు కేవలం రైతుబంధు పథకం మాత్రమే అమలు చేస్తూ గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసిన పథకాలను పూర్తిగా రద్దు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వ్యవసాయ పనిముట్లపై కల్పించే రాయితీ, వ్యవసాయ రుణాలపై 4 శాతం వడ్డీతో అందించే రాయితీ సైతం నిలిపివేశారని అలాగే పంట రుణమాఫీకి సంబంధించి కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి సాయం అందలేదని, అలాగే రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని విక్రయించాలంటే రైస్ మిల్లర్ల దోపిడీతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. అలాగే ధరణి పోర్టల్ ద్వారా అమలు చేయబడుతున్న రెవెన్యూ రికార్డుల పర్యవేక్షణలో జరుగుతున్న అవకతవకలను సరిచేయాలని, ధరణి పోర్టల్ సమస్యతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రాస్తారోకోతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోగా రాస్తారోకో అనంతరం తహసీల్దార్ వెంకటేష్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్, వేముల రాజేష్, సింహరాజు ప్రసాద్, కస్తూరి శ్రీనివాస్, చిలుముల లక్ష్మణ్, శ్రీపతి సత్యనారాయణ, రఫీయోద్దీన్, మహేందర్, పబ్బం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన నియామకం

*ధర్మపురి, ప్రభాతవార్త :*

ధర్మపురి మండల కేంద్రంలో నేతకాని మహార్ కుల సంఘం ఆధ్వర్యంలో గురువారం సమావేశం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నేతకాని కుల హక్కుల పరిరక్షణ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నేతకాని కుల సంఘం జగిత్యాల జిల్లా ప్రెసిడెంట్‌గా పీపల గంగరాజం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గంజాయిల చంద్రకాంత్, జనరల్ సెక్రటరీగా దుర్గం అంజన్నలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన కార్యవర్గం బాధ్యులు మాట్లాడుతూ తమ కుల సంఘ అభివృద్ధి కోసం కృషిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం నాయకులు టేకుమట్ల ప్రభాకర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాలల్లో మౌళిక సమస్యలు పరిష్కరించకుండా తొలిమెట్టు(ఎఫ్ఎల్ఎన్) అమలు అసాధ్యం

**- ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి**

**- బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలి**

**- పర్యవేక్షణ అధికారులను నియమించాలి**

*సిరిసిల్ల, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్ యుటిఎఫ్) రాజన్న సిరిసిల్ల జిల్లాశాఖ అధ్యక్షులు పాకాల శంకర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చకుండా, ఉపాధ్యాయులపై వ్రాతపని భారాన్ని తగ్గించకుండా, శాశ్వత పర్యవేక్షణ అధికారులను నియమించకుండా తొలిమెట్టు(ఎఫ్ఎల్ఎన్) అమలు కోసం పై స్థాయిలో అధికార యంత్రాంగంతో ఎన్ని కమిటీలు ఏర్పాటు చేసినా ఫలితం ఉండదని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భావిస్తున్నదని జిల్లా కార్యదర్శులు అంబటి రమేష్, పొలాస మల్లేశం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక అభ్యసనా సామర్థ్యాల సాధనను (ఎఫ్ఎల్ఎన్) పర్యవేక్షించడానికి నోడల్ అధికారులను నియమించారు. విద్యాశాఖ అధికారులు, కలెక్టర్లు తదితర యంత్రాంగం అంతా ప్రాథమిక పాఠశాలలపై మూకుమ్మడిగా దాడి చేసినట్లు పర్యటించి ఉపాధ్యాయుల మనోధైర్యాన్ని దెబ్బతీస్తున్నారు. విద్యార్థులను అయోమయానికి గురవుతున్నారు. ఇది చాలదన్నట్లుగా జిల్లా అకాడమిక్ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయడం వల్ల అదనంగా ఒరిగేదేమీ ఉండదని భావిస్తున్నాము. ప్రాథమిక పాఠశాలల్లో పదకొండు వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయి. రాష్ట్రంలో ఏడు వేల మందిని సర్దుబాటు పేరుతో ఉన్నత పాఠశాలలకు డిప్యూటేషన్‌పై పంపించారు. మన జిల్లాలో 79 మంది ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై పంపించారు. ఈ విద్యా సంవత్సరమే సమాంతరంగా ఇంగ్లీష్ మీడియం కూడా ప్రారంభించారు. ఉపాధ్యాయులు లేకుండా ఎఫ్ఎల్ఎన్ అమలు ఎలా సాధ్యమౌతుందని టిఎస్ యుటిఎఫ్ ప్రశ్నిస్తున్నది. పాఠశాలల్లో సరిపడినంత మంది ఉపాధ్యాయులను నియమించి, శాశ్వత పర్యవేక్షణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, ఉపాధ్యాయులు, విద్యార్థులపై ఒత్తిడి తగ్గించి బోధనాభ్యసన ప్రక్రియ స్వేచ్ఛగా సాగేలా వాతావరణం కల్పించాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేస్తున్నది. తద్వారా మాత్రమే ఎఫ్ ఎల్ఎన్ విజయవంతం అయ్యే అవకాశం ఉందని టిఎస్ యుటిఎఫ్ స్పష్టం చేసింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు అంబటి రమేష్, పొలాస మల్లేశం, జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ ఎలగొండ రవి, పట్టణ అధ్యక్షులు అందిపెల్లి నారాయణలు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని టెక్స్‌టైల్ పార్కు, బద్దెనపల్లి గ్రామాలలో చేనేత, జౌళిశాఖ వారి సహకారంతో మెడికవర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య




శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో దాదాపు (200) మంది కార్మికు లకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యం చేనేత జౌళి శాఖ అధికారులకు కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో పార్క్ పరిపాలన అధికారి అశోక్‌రావు, యండి మోయజోద్దీన్, మెడికవర్ ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ నిఖిల్, కిరణ్, లక్ష్మీరాజ్యం, అనిల్, అంజలి పాల్గొన్నారు.

## హోంమంత్రిని కలిసిన టిఆర్ఎస్ నేతలు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల టిఆర్ఎస్ నాయకులు నూలుగొండ శ్రీనివాస్, అబుకర్‌లు రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ ఆలీని హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హోంమంత్రి టిఆం ఎస్ నేతలను అభినందించారు.



## దాతల సాయం బాధితుడికి అందజేత

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీ గ్రామంలో ఇటీవల తల్లి



మరణంతో ఒంటరిగా మిగిలిన కొడుకు రాజుకు దాతల సహకారంతో అందించిన విరాళాలు రూ.25 వేలు అందించడం జరిగింది. అంత్యక్రియల రోజు బొల్లి రామ్మోహన్ రూ.10 వేలు, పల్లె కబుర్లు గ్రూప్ నుండి రూ.8 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో అయిలి రమేష్(ఫ్రెండ్స్ ఫాస్ట్ ఫుడ్) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దొంతుల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రంగు శ్యామ్, ఉపాధ్యక్షుడు ప్రణయ్, పాత్రికేయులు పిల్లి శ్రీనివాస్, సామల గట్టు, జలగం అనిల్ కుమార్, వెంగల శ్రీనివాస్, మోర శ్రీకాంత్, గ్రామస్తులు చిలుక రఘు, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**వేములవాడరూరల్, ప్రభాతవార్త :**
టిపిసిసి పిలుపు మేరకు గురువారం వేములవాడ రూరల్ ఎమ్మార్వో కార్యాలయం ముందు నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాని ్న చేపట్టి రైతు కల్లాల్లో వడ్లు త్వరగా కొనుగోలు చేయాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని రైతు రుణమాఫీ చేయాలని ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని ఆరోపించారు. ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని రైతుల నుండి సక్రమంగా కొనుగోలు చేయాలని విన్నవించారు. జిల్లాలో నెలకొన్న పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని లేకుంటే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు శ్రీనివాస్ మీడియాతో తెలిపారు.



## గీత కార్మికునికి ఆర్థికసాయం

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :**
ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో తాళ్లపెల్లి ప్రభు అనే గీత కార్మికుడు గత ఆరు రోజుల క్రితం తాటిచెట్టు పై నుండి



ప్రమాదవశాత్తూ జారిపడి కింద పడగా గురువారం జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిదుగు గోవర్ధన్‌గౌడ్ బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించి రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దత్తార్థిగౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ రమేష్‌గౌడ్, వైస్ ప్రెసిడెంట్ కదిరె భాస్కర్‌గౌడ్, తెరాస సీనియర్ నాయకులు పులి రమేష్‌గౌడ్, బాలరాజుగౌడ్, గౌడ సంఘం నాయకులు దేవరాజుగౌడ్, కిష్టస్వామిగౌడ్, ఎల్లయ్యగౌడ్, దేవయ్యగౌడ్ పాల్గొన్నారు.

## పోతుల మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన జడ్పిటిసి చీటి లక్ష్మణరావు

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :**
ఎల్లారెడ్డిపేట మండలం అక్కపెల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ వీరాభిమాని పోతుల మల్లయ్య(80) కుటుంబ సభ్యులను గురువారం



ఎల్లారెడ్డిపేట జడ్పిటిసి సభ్యులు చీటి లక్ష్మణరావు పరామర్శించారు. టిఆర్ఎస్ పార్టీ వీరాభిమాని పోతుల మల్లయ్య అక్కపెల్లి గ్రామంలోని పలెల ప్రకృతి వనంలో వాటర్ మెన్‌గా పనిచేశారు. పోతుల మల్లయ్యకు కుమారుడు పోతుల గాంధీ, అతని కుమార్తెను పరామర్శించి ఓదార్చారు. ఆయన మరణం గురించి అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో ఎల్లారెడ్డిపేట సింగిల్విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసి మాజీ అధ్యక్షులు గుల్లప్లి నరసింహారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ఎల్లారెడ్డిపేట పట్టణ అధ్యక్షులు బండారి బాల్‌రెడ్డి, అక్కపెల్లి ఉపసర్పంచ్ గోగూరి ప్రదీప్‌రెడ్డి, అక్కపల్లి టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కొప్పుల రవీందర్‌రెడ్డి, చంద్రరావు, సోషల్ మీడియా ప్రతినిధి వట్టెంల ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తరలింపులో జాప్యాన్ని నిరసిస్తూ సహకార సంఘం కార్యాలయం ముందు రైతు ఆందోళన

**చందుర్తి, ప్రభాతవార్త :**
ధాన్యం కొనుగోలు చేసి పదిహేను రోజులైనప్పటికీ ధాన్యం తరలించకపోవడంతో జాప్యాన్ని నిరసిస్తూ చందుర్తికి చెందిన మర్రి మల్లేశం అనే రైతు సింగిల్‌విండో కార్యాలయం ముందు గురువారం వరి ధాన్యం బస్తాలు వేసి నిరసన తెలిపారు. రైతు మల్లేశంకు స్థానిక నాయకులు సంఘీభావం తెలిపారు. విషయం తెలుసుకున్న సింగిల్విండో సిబ్బంది కార్యాలయానికి చేరుకుని ధాన్యం బస్తాలను రైస్‌మిల్లుకు తరలించారు. దీంతో వివాదం సద్దుమణిగింది. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ తిప ్పని శ్రీనివాస్ మాట్లాడుతూ లారీల కొరత వల్ల ధాన్యాన్ని తరలించడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఈ విషయం ఎప్పటికప్పుడు జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. కావాలనే రాజకీయంగా ఆందోళన నిర్వహించారని చైర్మన్ శ్రీనివాస్ తెలిపారు.



## భూ సమస్యలపై తహసీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ధర్నా

**చందుర్తి, ప్రభాతవార్త :**
భూ సమస్యలపై గురువారం చందుర్తి తహసీల్దార్ కార్యాలయం ముందు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి మాట్లాడుతూ



రాష్ట్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని, ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలన్నారు. జిల్లాలో నెలకొన్న పోడు భూములు సమస్యలను పరిష్కరించాలని లేకుంటే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం తహసీల్దార్ మజీద్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, కాంగ్రెస్ నాయకులు గొట్టె ప్రభాకర్, బొజ్జ మల్లేశం, పులి సత్యం, దేవస్వామి, దారం చంద్రం, అంచ రామచంద్రారెడ్డి, కనకరాజు, ధర్మపురి శ్రీనివాస్, న్యాత నవీన్, అజయ్, దెబ్బటి వెంకటేశం, కాసారపు శ్రీనివాస్‌రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

## బుద్దుని విగ్రహానికి పాలాభిషేకం

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల ముందు ఏర్పాటు చేసిన గౌతమ బుద్దుని విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయగా



బుద్దుని విగ్రహానికి గురువారం నాయకులు మోతె బాబు, గుట్టె ప్రభాకర్, పులి సత్యం, దారం చంద్రం తదితరులు పాలాభిషేకం చేశారు. గత ఆరు మాసాల క్రితం ఏర్పాటు చేసిన బుద్దుని విగ్రహాన్ని ప్రారంభించక ముందే మందుబాబులు ధ్వంసం చేయడం హేయమైన చర్య అని ఖండించారు. బుద్దుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిట్టల బాబు, తిరుపతి, వెంకటేశం,పాల్గొన్నారు.

## శబరిమలకు చేరిన అయ్యప్ప స్వాముల పాదయాత్ర

**చందుర్తి, ప్రభాతవార్త :** కేరళ రాష్ట్రంలోని శబరిమలకు అయ్యప్ప స్వాములు చేపట్టిన పాదయాత్ర బుధవారం చేరింది. చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన గంప పవన్ అనే అయ్యప్పస్వామితో పాటు వేములవాడకు చెందిన హరీష్, రాజు, శ్రీనివాస్ అనే అయ్యప్ప భక్తులు సెప్టెంబర్ 9వ తేదీన వేములవాడ నుండి పాదయాత్రతో శబరిమలకు బయలుదేరారు. 42 రోజుల్లో పాదయాత్ర ద్వారా 1360 కిలోమీటర్లు కాలినడకన శబరిమలకు చేరినట్లు అయ్యప్ప స్వామి పవన్ తెలిపారు. స్వామివారిని దర్శించుకొని ఇంటికి తిరుగుముఖం పట్టినట్లు తెలిపారు. కాలినడక ద్వారా శబరిమళకు వెళ్లిన గంప పవన్ అనే అయ్యప్ప భక్తునికి స్వాగతం పలికేందుకు గ్రామస్తులు ఏర్పాట్లు చేశారు.



## ఉత్తీర్ణత సాధించిన విద్యార్థికి సన్మానం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని వడ్డాడి గ్రామానికి చెందిన చింతల పురుషోత్తం కుమారెత్త చింతల మనస్విత నీట్ పరీక్షలో ఆల్ ఇండియా 20 ర్యాంకు సాధించిన సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఘనంగా సన్మానించారు. రూ.5వేల సత్కారం అందించారు. ఉన్నత చదువుల కోసం ప్రభుత్వపరంగా సహాయం అందించే విధంగా సహాయ సహకారాలు అందిస్తానని భోరసానిచ్చారు. ప్రతి ఒక్కరూ విద్యను బాధ్యతతో చదువుతూ అమ్మానాన్నలకు మంచి పేరును తీసుకు రావాలని ఎమ్మెల్యే కోరారు. ఈకార్యక్రమంలో తాంసి ఎంపీపీ మంజుల శ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రేఖరఘు, దయానంద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తలమడుగు జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి అన్నారు. గురువారం రైతుల సమస్యలపై తహసీలార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సంతోష్‌కుమార్‌కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది అధిక వర్షపాతంతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ రూ.లక్ష రుణమాఫీ రైతులందరికీ చేయాలన్నారు. పోడు భూములకు పట్టాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ కల్యాణం రాజేశ్వర్, మైనార్టీల అధ్యక్షులు రఫిక్, ఎస్సీ ఎల్ అధ్యక్షులు అశోక్ , నాయకులు వెంకన్న యాదవ్, రమేశ్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**-మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి.**

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండలంలోని కనగర్తి, శ్రీరాములపల్లిలలోని రైతాంగం రోడ్లపైన పండించిన పంటను పోసుకొని అమ్ముకోడానికి ఎదురు చూస్తున్నారన్నారు. ఈసారి ఐకేపి ససెంటర్లలో వడ్ల కొనుగోళ్ళు లేటుగా ప్రారంభించడం వలన రైతాంగం అంతా 60% శాతం వడ్లను అతి తక్కువ ధరలకు( క్వింటాకు రూ. 1500,1600) దళారులకు అమ్ముకొని నష్టపోయారన్నారు. కావున అమాయక రైతులు నష్టపోకుండా ఉండేందుకు వరి కొనుగోళ్ళను వేగవంతం చేయాలని సివిల్ సప్లై అధికారులను, విజిలెన్స్ అధికారులను, రెవెన్యూ, అగ్రికల్చర్ అధికారులను కోరారు. వీరి సయన్వయంతోటి బస్తాకు 42కిలోలు గాక ఎక్స్‌ట్రా కటింగ్‌లు లేకుండా చేసి రైతులు మోసపోకుండా చూడాలని రైతాంగం తరపున విజ్ఞప్తి చేశానని లేకపోతే రైతులు ఆందోళన చేసే అవకాశం ఉందని కావున అధికారులు తక్షణమే ఎగుమతులు దిగుమతులు చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డితో పాటు మాజీ డైరెక్టర్ నల్ల కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎంఆర్ఓకు వినతి

నేరడిగొండ, ప్రభాతవార్త:



రైతులకు రుణమాఫీ చేయాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరించాలని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆడే గజేందర్, ఆడే వసంత్ రాజురెడ్డిలు అన్నారు. గురువారం పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని ఎంఆర్ఓ పవన్‌చంద్రకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను ఆదుకోవాలని వీరందరికీ నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

**- జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ అన్నారు. గురువారం నార్నూర్ మండలంలోని మల్లంగి ఉమ్రి, మల్లేపూర్, మల్కుగూడ మీదుగా వెళ్లే రహదారిలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు సహాయ సహకారాలతో ఆర్అండ్‌బీ ఆధ్వర్యంలో 1కోటి 40లక్షల రూపాయలతో బీటీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నార్నూర్ ఎంపీపీ కనక మోతుబాయి, ప్రభాకర్, వైస్ ఎంపీపీ చంద్ర శేఖర్, స్థానిక ఎంపీటీసీ రేణుక దిలీప్ పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని లచ్చంపూర్ గ్రామంలో కేవీకే, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి కిషన్ మాట్లాడుతూ పశువులలో వచ్చే లంపి స్కిన్ వ్యాధి నిరోధక టీకాలను ప్రతి రైతుల తమ పశువులకు ఇప్పించుకోవాల్సిందిగా కోరారు. ఇది వైరస్ వల్ల వచ్చే వ్యాధి కాబట్టి మిగితా పశువులకు సోకే ప్రమాదం ఉంటుందని తెలిపారు. అనంతరం కేవీకే అధికారి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ లచ్చంపూర్‌ను దత్తత తీసుకొని వ్యవసాయ పని ముట్లు, డ్రిప్ తదితర సామగ్రిన ఇచ్చినట్లు తెలిపారు. ఈ క్యాంపులో మందులు సరఫరా చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ దూద్‌రాం, సర్పంచ్ ముల్కల గంగమ్మ రాజేశ్వర్, ఉప సర్పంచ్ సెడ్మికి సంగీత, సిబ్బంది సౌమ్య, స్వామి, విజయ్ గోపాల మిత్రులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త

## రైతు రుణమాఫీ చేయాలని వినతి

సిరికొండ, ప్రభాతవార్త:



టీపీసీసీ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా గురువారం సిరికొండ మండలంలోని తహసీల్దార్‌కు వినతి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రైతు రుణమాఫీ చేయాలని, పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని, ధరణి పోర్టల్ ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు షేక్ ఇమామ్, మైనార్టీ అధ్యక్షుడు ఎండి రంజాన్, జోహర్ బాల్మంచ్, జిల్లా కో ఆర్డినేటర్ రాథోడ్ వికాస్, రైతులు అనిల్ పెందూర్, చిత్రువేందూర్ కుమార్, నాయకులు నారాయణరావు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

సిరికొండ, ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మండల ఎస్సై నీరేశ్ అన్నారు. గురు వారం మండలంలోని వాహ నాలను తనిఖీ చేపట్టారు. వాహన పత్రాలు సరిగ్గా లేని వారికి జరిమానా విధించారు. ఈసందర్భంగా ఎస్సై నీరేశ్ మాట్లా డుతూ ద్విచక్రవాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించా లన్నారు. వాహనం వెండి వాహన పత్రాలను ఉంచుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దని సూచించారు. ఈకార్యక్రమంలో మండల పోలీసులు పేర్కొన్నారు.



## బాధిత కుటుంబానికి పరామర్శ

నేరడిగొండ, ప్రభాతవార్త:



బోథ్ మండల కౌట గ్రామంలో మాజీ ఎంపీటీసీ నరేష్‌రెడ్డి యొక్క తండ్రి బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న నేరడిగొండ మండల జడ్పీటీసీ అనిల్ జాదవ్ గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేరడిగొండ మండల బీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, నేరడిగొండ మండల ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, లచ్చన్నలు పరామర్శించారు.

## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో సందడి చేసిన సినీనటుడు బ్రహ్మాజీ

ప్రభాతవార్త, జమ్మికుంట :

జమ్మికుంట పత్తి వ్యవసాయ మార్కెట్లో సినీనటుడు బ్రహ్మాజీ గురువారం సందడి చేశారు. తాను జమ్మికుంట పత్తి వ్యవసాయ మార్కెట్‌కు సినిమా షూటింగ్ కోసం వచ్చానని కాని మార్కెట్ సెక్రటరీ గురువారం పర్మిషన్ లేదన్నారని శుక్రవారం నుండి పర్మిషన్ ఇచ్చారని తెలిపారు. బ్రహ్మాజీ యార్డులో తిరుగుతూ రైతులతో ముచ్చటిస్తూ సరదాగా గడిపారు. బ్రహ్మాజీతో సెల్ఫీలు దిగేందుకు రైతులు కార్మికులు ఆసక్తి కనబరచి సెల్ఫీల కోసం ఎగబడ్డారు.



# నిర్మల్ వార్త

## వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని సందర్శించిన రబిద్రా విద్యార్థులు

ముథోల్,ప్రభాతవార్త :



ముథోల్ మండల కేంద్రం లోని వ్యవసాయ పరి శోదన కేంద్రాన్ని గురువారం రోజున రబింద్రా ఉన్నత పాఠశాల విద్యార్థులు సందర్శించారు. పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ విజయ్‌కుమార్ విద్యార్థులకు వ్యవసాయంలో మార్పులు, చీడపీడల నివారణ, కలుపు మొక్కల నియంత్రణతో పాటు వ్యవసాయ నూతన మొక్కలు ఆవిష్కరణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. సేంద్రీయ ఎరువుల ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. పంట మార్పిడి వల్ల కలిగే లాభాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అసంవార్ సాయినాథ్, కరెస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్ పోతున్న యాదవ్, చైర్మన్ భీంరావు దేశాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు బాసర విద్యార్థి ఎంపిక

బాసర,ప్రభాతవార్త :



దిలావర్ పూర్ మండలం సిర్గాపూర్ గ్రామంలో గల ప్లేర్ ఉన్నత పాఠశాలలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల నుండి జిల్లా స్థాయిలో కడబ్డీ పోటీల ఎంపిక పోటీలు నిర్వహించారు. పోటీలలో మొత్తం 300 మంది విద్యార్థులలో 23 మంది రాష్ట్ర స్థాయికి ఎన్నుకోబడ్డారు. బాసర మండల కేంద్రంలోని బాలుర ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతికి చెందిన ఎ. అనిల్ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని ప్రధానోపాధ్యాయులు పాఠశాల పీఈటి జి.లత ఒక ఉమ్మడి ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల డిసెంబర్ మొదటి వారంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొననున్నాడని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిబ సాధించి రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలకు పేరు తెచ్చిన అనిల్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుల సురేష్ పాటక్, పిఈటి లత, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

## హార్టికల్చర్ ల్యాబ్ సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ కాన్ఫరెన్స్‌హాల్‌ను ప్రారంభించిన కలెక్టర్

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :




స్థానిక శాంతినగర్‌లోని రాజీవ్‌గాంధీ ఐటిఐ కళాశాలలో జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ అలీ సిల్వర్ జూబ్లీ బ్లాక్ యొక్క మొదటి అంతస్తు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఇందులో భాగంగా కోప కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రొగ్రామింగ్ అసిస్టెంట్ ల్యాబ్ హార్టికల్చర్ ల్యాబ్ సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ కాన్ఫరెన్స్ హాల్, మీటింగ్ హాల్‌లను ప్రారంభించారు. అంతకుముందు ఐటిఐలో గల ఎలక్ట్రిషియన్, ట్విట్టర్, వెల్డర్, డీజిల్ మెకానిక్ రిఫ్రిజిరేషన్, తరగతుల గురించి ప్రిన్సిపాల్, మేనేజ్మెంట్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ యువత సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కొరకు కళాశాలలో శిక్షణ పొందవచ్చని అన్నారు. అన్ని వసతులు కలిగిన ఐటిఐ కళాశాలను నిర్మల్‌లో స్థాపించినందుకు ఎగ్జిబిషన్ సొసైటి హైదరాబాద్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గెస్ట్‌ఆఫ్ హానర్ బి.సీతారాములు ఆర్‌డిడి/ఈఎంపి,టిఆర్‌జి/వరంగల్, బి.ప్రభాశంకర్ ప్రసిడెంట్, ఎకనామిక్ కమిటి అశ్విన్ మార్గం, వైస్ ప్రసిడెంట్ ఎగ్జిబిషన్ సొసైటి సాయినాథ్ దయాకర్‌శాస్త్రి సొసైటి సెక్రటరీ, డాక్టర్ చార్యులు ఎన్‌విఎన్, చైర్మెన్ రాజీవ్‌గాంధీ ఐటిఐ, బి.హనుమంతరావు సెక్రటరీ ఆర్జిటిఐ పాలక మండలి సభ్యులు ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, సిబ్బంది, విద్యార్థులు, అధికారులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోండి

ముథోల్,ప్రభాతవార్త :




గ్రామాల్లో వెలసిన అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు అధికారులు కోరారు. గురువారం మండల కేంద్రమైన ముథోల్‌లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అయేషా అఫ్రోజ్‌ఖాన్, అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముథోల్‌లో ఇనాం భూములు, ప్రభుత్వ భూముల్లో వెలసిన అక్రమ వెంచర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, కోఆప్షన్ సభ్యుడు ఖాలిద్ తహసీల్దార్ శ్యాంసుందర్‌ను కోరారు. తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో 52 వెంచర్లకు అనుమతి లేదని గుర్తించడం జరిగిందన్నారు. సంబంధిత జాబితాను ఎంపీడీఓ సురేష్‌బాబు తనకు అందించారని స్పష్టం చేశారు. త్వరలోనే అక్రమ వెంచర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## భక్తుల ప్రసాదంగా చక్కెల లడ్డులు

బాసర,ప్రభాతవార్త :




గత రెండు రోజుల నుండి బాసర అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు చక్కెరతో చేసిన లడ్డులను ప్రసాదంగా అంద జేస్తు న్నారు. ఇటీవల ఆలయ ఈఓగా పదవీ బాద్యతలు చేపట్టిన విజయరామరావు భక్తులకు చెక్కరతో చేసిన లడ్డూలతో పాటు కమీషనర్ ఆదేశాల మేరకు బెల్లంతో చేసినవి సైతం ప్రసాదంగా అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో రెండు రోజుల నుండి బాసర ఆలయానికి వచ్చే భక్తులకు ప్రసాదంగా అందజేయడానికి రోజు వారిగా రెండు వందల చొప్పున తయారు చేసి అందజేస్తున్నారు

## అవినీతి సర్కారును గద్దె దింపుతాం

**- బండి సంజయ్ పాదయాత్ర, బహిరంగ సభను సక్సెస్ చేయండి**

**- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



గత ఎనిమిదేళ్లుగా రాష్ట్రంలో అవినీతికి పాల్పడుతున్న టీఆర్ఎస్ సర్కారును, కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడి గద్దె దింపడమే లక్ష్యమని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రజాసంగ్రామ ఇంచార్జి గంగిడి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. అన్ని స్కీమ్‌లు ప్రతీ భారతీయుడికి అందాలన్న లక్ష్యంతో ప్రధాని మోడీ నాయకత్వంలోని కేంద్ర సర్కారు పని చేస్తుందని, దేశం రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ రావడం ఖాయమన్నారు. ఈనెల 28 నుంచి బండి సంజయ్ ప్రజాసంగ్రామ యాత్ర భైంసా నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో అదే రోజు బహిరంగ సభ ఏర్పాటు చేశారు. గురువారం యాత్ర సహ ప్రముఖ్ వీరేంధర్‌గౌడ్‌తో కలిసి ఆయన భైంసాలో బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించారు. మొత్తం మూడు సభ స్థలాలను పరిశీలించగా ఇందులో ఒకటి ఫైనల్ చేస్తామన్నారు. తెలంగాణలో ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కారుకు అవకాశం కల్పించాలని కోరారు. ప్రతీ నియోజకవర్గంలో లక్ష ఓట్లే లక్ష్యంగా ప్రజా సంగ్రామ యాత్ర చేపడుతున్నామని తెలిపారు. టీఆర్ఎస్ సర్కారు, కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేరలేదని, బిజెపి కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. ఈ యాత్రలో ప్రజల సమస్యలు తెలుసుకుని రానున్న ఎన్నికల్లో తమ పార్టీ మేనిఫెస్టోలో చేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో ఉమ్మడి జిల్లా నేతలు అల్లాపూర్ శ్రీనివాస్, రావుల రాంనాథ్, అయ్యన్నగారి భూమయ్య, నిర్మల్ జిల్లా సహ ఇంచార్జి మ్యాన మహేష్, జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, సీనియర్ లీడర్ రామారావు పటేల్, లీడర్లు నారాయణరెడ్డి, గోపఆల్ సార్డా, రవిపాండే, ఒం ప్రకాష్ లడ్డా, భోజారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, తాలోడ్ శ్రీనివాస్, మల్లేశ్వర్ తదితరులు ఉన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలి

ముథోల్,ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలు పరిష్కరించడంలో చిత్తశుద్ధి చూపడం లేదని సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాకులు ఆనంద్‌రావు పటేల్ అన్నారు. గురువారం మంలడ కేంద్రమైన ముథోల్‌లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి పిలుపు మేరకు రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నుముక అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ధరణి అనే పెనుభూతాన్ని తయారు చేయడం వల్ల రైతులు, బలహీన వర్గాలకు కన్నీళ్లే మిగులుతున్నాయని వాపోయారు. అదే విధంగా పోడు భూముల విషయాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రైతులు ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్నారని అన్నారు. రైతు రుణమాఫి పై ప్రభుత్వం ముందుకు పోవడం లేదన్నారు. సమస్యలపై నిరంతరంగా పోరాడతామన్నారు.

## ఫీల్డ్ ట్రిప్‌లో విజేత విద్యార్థులు

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్‌లోని విజేత పాఠశాల విద్యార్థులు జిల్లేడు కుంట గ్రామంలోని పటేల్ ఆధ్వర్యంలో వారి జీవన శైలిని, వారు వ్యవసాయం కోసం అవలంభించే విధానాన్ని, వారి రాకపోకలను, వారు పెద్ద పండుగగా జరుపుకునే దీపావళి పండుగ విశిష్టతను, ఇంకా ఎన్నో విషయాలను విద్యార్థులు వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది. విద్యార్థుల రాకతో గ్రామం అంత ఒక పండుగ వాతావరణం నెలకొందని గ్రామంలోని వహిళలు అన్నారు. మహిళలు ఎంతో ఆనందంగా విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు రాజేష్, సుధాకర్, సుధీర్, లలిత, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్నికల సరళిపై విద్యార్థులకు అవగాహణ

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



రత్నాపూర్ కాండ్లి గ్రామంలో జడ్పి హెచ్ఎస్ స్కూల్‌లో చునావ్ కార్యక్రమంలో భాగంగా తహసిల్దార్ ప్రభాకర్, ఆర్ఐ మోహన్, బిఎల్‌వోలు పాఠశాల విద్యార్థులకు ఎన్నికల సరళిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా స్వామ్యంలో ఓటరు ప్రాధాన్యత ఎన్నికలు ఏవిధంగా నిర్వహించబడును, ఎలాంటి నాయకున్ని ఎన్నుకోవాలి, ఓటరు యొక్క బాధ్యత, ఎన్నికల సరళిపై తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే వారిచే మాక్ పోలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైస్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటి ఆధ్వర్యంలో ఎనలేని సౌకర్యాలు

**... జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు**

జైనూర్,ప్రభాతవార్త :

జైనూర్ మార్కెట్ కమిటి ఆధ్వర్యంలో రైతులకు ఎనలేని వసతులు కల్పించడం జరిగిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటి కార్యాలయంలో మార్కెట్ కమిటి పాలక వర్గానికి వారి కమిటి పరిమితి ముగియడంతో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీలో కీలక పాత్ర పోషించడంతో జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఆసిఫాబాద్, ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, రేఖశ్యామ్‌నాయక్‌లు మార్కెట్ కమిటి పాలక వర్గంలో చోటు కల్పించారని, పదవులు పొందిన పాలక వర్గం రైతులకు మంచి సౌకర్యాల కల్పనకు కృషిచేశారని కొనియాడారు. శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, సహకార సంఘం చైర్మన్ కొడప హన్నుపటేల్, వైస్ చైర్మన్ సెడ్మాకి సీతారాం, వైస్ ఎంపిపి చిర్లె లక్ష్మన్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు ఆత్రం శంకర్, కనక గంగారాం, పూసం మారు, ఎస్విరెడ్డి, మొతుబాయి, నాయకులు మెస్రం అంబాజిరావు, మార్కెట్ కమిటి కార్యదర్శి సయ్యద్ ఆంజ అలీ, ఉన్నారు



## షీటీం సేవలపై అవగాహన

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :

షీటీం సేవలపై విద్యార్థులకు గురువారం షీటీంపై షీటీం బృందం అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. కుమ్రం భీం జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు గురువారం కాగజ్‌నగర్ పట్టణంలోని కేజీబివి పాఠశాల విద్యార్థులకు షీటీం సేవలపై అవగాహన సదస్సు నిర్వహించామని షీటీం ఏఆర్ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల భద్రతకే షీటీం ఏర్పాటు చేయడం జరిగిందని షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. షీటీం క్యూర్‌కోడ్, ఫోన్ హరాస్మెంట్, సైబర్ నేరాలు, బాల్య వివాహాలను అరికట్టడం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఈవిటీజింగ్‌కు పాల్పడే తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. విద్యార్థులు, మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం. 9346987215 కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హతు ఎస్ఐ సత్తార్, షీటీం కానిస్టేబుల్‌లు సునిత, రమా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## నూతన భవన నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నూతన మార్కెట్ భవ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఆత్రం సక్కు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డిని కోరారు. గురువారం హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మార్కెట్ కమిటి భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని సిబ్బంది కొరత వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై మంత్రి స్పందించి సమస్యను పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం సమస్యలకు సంబంధించి మంత్రికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో రెబ్బెన సింగిల్ విండో చైర్మన్ సంజీవ్, టీఆర్ఎస్ నాయకులు మల్లేష్, ఉన్నారు.



## ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

ఎస్ఎఫ్ఐ అఖిలభాతర మహాసభలను జయప్రదం చేయాలని ఆ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు గొడిసెల కార్తిక్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో ఈ మహాసభకు సంబంధించి వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 13 నుండి 16 వరకు హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఈ మహాసభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ సమావేశాలకు జిల్లాలోని విద్యార్థులు, సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సతీష్, నాయకులు ఆయూబ్, సుభాష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టాస్క్‌పై అవగామన సదస్సు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) శిక్షణ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు టాస్క్ రీజినల్ మేనేజర్ దీప హాజరై డిగ్రీ విద్యార్థులకు టాస్క్ శిక్షణ వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. టాస్క్‌లో పేరు నమోదు చేసుకున్న విద్యార్థులకు ఉద్యోగ శిక్షణా నైపుణ్యాలపై ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసి సర్టిఫికెట్ సైతం ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మినర్సింహం మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను టాస్క్‌లో నమోదు చేయడం జరిగిందని విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ కోఆర్డినేటర్ టి.దత్తాత్రేయ, అధ్యాపకులు రాజు, రాజేశ్వర్, డి. జనార్ధన్, ఎస్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## తిర్యాని ఎంఈవో వెంకటేశ్వర స్వామి

తిర్యాని,ప్రభాతవార్త;

తిర్యాని మండలంలోని పాఠశాలల్లో విద్యార్థుల గైర్హజరుపై ప్రత్యేక దృష్టి సారించాలని తిర్యాని మండల విద్యాధికారి ఎం వెంకటేశ్వర స్వామి ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం తిర్యాని మండలంలోని రోంపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాల, కొలాంగూడ, మర్కగూడ ప్రాథమిక పాఠశాలలతో పాటు కేజిబివి విద్యాలయాన్ని ఎంఎస్‌వో సెడ్మకి రాముతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. గైర్హజరు అవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వచ్చేలా చూడాలని కోరారు. బడిఈడు కలిగిన పిల్లలందరూ బడిలోనే ఉండేలా చూడాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని మెనూ పాటించాల న్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణతో పాటు మంచి జిపిఎ సాధించేలా ప్రణాళికలను రూపొందించుకుని అందుకు తగిన కృషి చేయాలని రోంపల్లి, కేజిబివి పాఠశాలల ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.



## విద్యాప్రమాణాలు మెరుగుపరుచుకోవాలి

**ఐటిడిఏ చైర్మెన్ కనక లక్కేరావు**

తిర్యాని,ప్రభాతవార్త;

విద్యాప్రమాణాలను మెరుగుపరుచుకోవాలిని ఊట్నూరు ఐటిడిఏ చైర్మెన్ కనక లక్కేరావు పేర్కో న్నారు .గురువారం తిర్యాని మండలం లోని గిన్నేధరి, సుంగాపూర్, పంగిడిమాదర ఆశ్రమ పాఠ శాలలను ఆయన సందర్శి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌష్టికా హరం, మెనూ పాటించాలని ఆయన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయును కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యబోధన అందించాలనే లక్ష్యంతో అక్షరజ్యోతి కార్యక్రమాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రారంభించడం జరిగిం దన్నా రు .ఈ కార్యక్రమం వంద రోజుల పాటు ఉంటు ందని తెలిపారు. పాఠశాలల్లో నెల కొన్న సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తామన్నారు. ఆయ న వెంట ఐటిడిఏ డైరెక్టర్ ఆత్రం లక్ష్మణ్, ఉపాధ్యాయులు కృష్ణరావు, దేవ్‌రావు ,యాద వ్‌రావు ,పాల్గొన్నారు.



## మాల మహానాడు జిల్లా మరియు పట్టణ కమిటీ ఎన్నిక

బెల్లంపల్లి, ప్రభాతవార్త :

బెల్లంపల్లి పట్టణంలో మాల కులాన్ని బలోపేతం చేయడానికి కులస్థులను ఏకతాటి మీద తేవడానికి కుల సంఘంలో ఎలాంటి సమస్యలు ఉన్న చర్చించడానికి బెల్లంపల్లి పట్టణ కమిటీని నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. మాలమహానాడు జాతీయ అధ్యక్షులు గాడమాండ్ల చెన్నయ్య ఆదేశాల మేరకు మాల మహానాడు జిల్లా అద్యక్షులు పోచంపల్లి, హరికృష్ణ జిల్లా మరియు పట్టణ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు గాదార రాజేశం, పట్టణ అధ్యక్షులు గాజాగెటి రాజలింగు, సుద్దాల కనకయ్య, పట్టణ సలహాదారులు గాజేటి రాజలింగు, సింగరావు, పీతంబార్, పట్టణ ఉపాద్యక్షులుగా మారేది శ్రీనివాస్ జిల్లా ఉపాద్యక్షులుగా పాముల రిజలింగు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సామర్ల, నరేష్, జిల్లా కార్యదర్శిగా నిచ్చెకోలా దశరథం, జిల్లా గౌరవ అధ్యక్షులుగా బడికల స్వాములు, బెల్లంపల్లి పట్టణ సలహాదారులుగా ఎరుకల మధునయ్య, దొంతుమల్ల పోశం, నంది కొమురయ్య, పట్టణ కార్యదర్శిగా మొగురం, తిరుపతి కార్యవర్గ సభ్యులుగా బావండ్లపల్లి, జలపతి, పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## రెండు పడక గదుల ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలి

### - రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :

రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పేదవాడికి గూడు ఉండేలా సదుద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు పడక గదుల ఇండ్ల పథకంలో భాగంగా జనవరి 15, 2023 నాటికి అర్హులైన లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ



పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, రోడ్లు భవనాలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంతిరెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, హౌసింగ్ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సునీల్‌శర్మ, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా కోట్ల రూపాయల వ్యయంతో రెండు పడక గదుల ఇండ్లు నిర్మించి, పంపిణీ చేసేందుకు రూపొందించడం జరిగిందని, రాష్ట్రంలో ఎంపిక చేసి వారికి 26 వేల ఇండ్లను అందజేయడం జరిగిందని తెలిపారు. పట్టణ పరిధిలో అధిక సంఖ్యలో అర్హులైన లబ్దిదారులు ఉన్నట్లయితే లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా ఎంపిక చేయాలని, మిగతా వేయిటింగ్ లిస్టు తయారు చేసి అందించాలని తెలిపారు. లబ్దిదారుల వివరాలు ప్రభుత్వ పోర్టల్లో నమోదు చేయాలని తెలిపారు. సంబంధిత శాసనసభ్యుల సమన్వయంతో త్వరగా పంపిణీ చేయాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణ పురోగతిని ఆయా జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని, స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని తేదీ నిర్ణయించుకొని పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, బి.రాహుల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి నరేందర్, జిల్లా పంచాయితీ అధికారి నారాయణరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి 12వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన

### - ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి, ప్రభాతవార్త :

బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు కాల్‌టెక్స్‌లో వార్డు



కౌన్సిలర్ నెల్లి శ్రీలత-శ్రీధర్ ఆధ్వర్యంలో గురువారం రోజున బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేతల మీదుగా టియూఎఫ్ఐడిసి నిధుల నుండి 50 లక్షలతో కాసర్ల తిరుపతి ఇంటి నుండి సేయింట్ మేరీస్ స్కూల్‌రోడ్ వరకు సీసీ రోడ్డు నిర్మాణంనకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేతా-శ్రీధర్, 12వ వార్డు టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో అటవీ అధికారుల నిరసన ర్యాలీ

బెల్లంపల్లి, ప్రభాతవార్త :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గుత్తికోయలు దాడిచేసి ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీనివాసరావును హత్య చేయడాన్ని నిరసిస్తూ బుధవారం బెల్లంపల్లి పట్టణంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ఫారెస్ట్ డివిజనల్ కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ రైల్వేస్టేషన్, కాల్టెక్స్, ఏఎంసీ, కాంటా చౌరస్తా మీదుగా మెయిన్ బజార్ నుండి ఎఫ్‌డీఓ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కుషనపల్లి రేంజ్ అదికారి గోవింద్ చంద్ సర్దార్ మాట్లాడుతూ... విధి నిర్వహణలో రేంజ్ అధికారి శ్రీనివాసరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు సమీపంలో ఎర్రబోడులో ప్లాంటేషన్‌లో గుత్తికోయలను పశువులు మేపవద్దన్నందుకు వారు కక్షగట్టి ఆయనపై కొడవళ్ళతో దాడిచేసి హత్య చేయడం గర్హనీయమన్నారు. దాడిచేసిన వారిని ప్రభుత్వం తక్షణమే అరెస్ట్ చేసి కటినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అటవీ అధికారులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ తర్వాత అటవీ అధికారులు మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు కె. గౌరి శంకర్, బి.ప్రవీణ్ నాయక్, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు వి.ప్రభాకర్‌రావు, అటవీశాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## బెల్లంపల్లిలో సంక్షేమ గురుకులాల జోనల్ స్థాయి వైజ్ఞానిక 3 రోజుల ప్రదర్శన

### - ప్రారంభించనున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి, ప్రభాతవార్త :

తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే దిశగా వైజ్ఞానిక ప్రదర్శనలను రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 24 నుండి 26 వరకు నాలుగు వేదికల్లో నిర్వహిస్తుంది. అందులో భాగంగా జోన్ 1 జోనల్ స్థాయి సైన్స్ ఫేర్ - 2022 ను 3 రోజులపాటు తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల బెల్లంపల్లిలో నిర్వహిస్తున్నట్లు సంక్షేమ గురుకులాల ఆదిలాబాద్ రీజియన్ ఆర్‌సిఓ కొప్పుల స్వరూపరాణి తెలిపారు. బుధవారం బెల్లంపల్లి బాలికల గురుకులంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించడానికి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక ప్రిన్సిపల్ ఎస్.స్వరూప బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ప్రిన్సిపల్ ఐనాల సైదులు, కాసిపేట ప్రిన్సిపల్ ఊటూరి సంతోష్‌లతో కలిసి మాట్లాతుతూ... ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నిజామాబాద్ నుండి విద్యార్థులు ఈ సైన్స్ ఫెయిర్‌లో తమ ప్రదర్శనలను ప్రదర్శిస్తారన్నారు. ఈ 4 ఉమ్మడి జిల్లాలలోని 10 జిల్లాలు, 59 గురుకులాల నుండి ప్రతి గురుకులానికి రెండు ప్రదర్శనల చొప్పున మొత్తం 118 ప్రదర్శనలతో ఈ సైన్స్ జరుగుతుందన్నారు. మొత్తంగా 236 మంది విద్యార్థులు 118 మంది గైడ్ టీచర్స్ ఈ సైన్స్‌ఫెయిర్‌లో పాల్గొంటారని ఆమె వెల్లండించారు. అదే విధంగా ఈ సైన్స్‌ఫెయిర్‌లో 5 అంశాలపై విద్యార్థులు తమ ప్రదర్శనను తీసుకురానున్నట్లు తెలిపారు. జోనల్‌స్థాయిలో ప్రతి అంశంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు విద్యార్థులకు అందజేస్తా మన్నారు. ఈ ఉత్తమ ప్రదర్శనలకు సర్టిఫికేట్, మెమోంటోలతో పాటు నగదు ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రథమ స్థానం పొందిన 5 ప్రదర్శనలను రాష్ట్రస్థాయికి పంపించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్‌సిఓతో పాటు ఏఆర్‌సిఓ కోటి చింతల మహేశ్వరరావు, మంచిర్యాల జిల్లా డిసిఓ రామాల బాస భాస్కర్, బాలుర సీఓఈ ప్రిన్సిపల్ ఐనాల సైదులు, కాసిపేట ప్రిన్సిపల్ ఊటూరి సంతోష్, స్థానిక ప్రిన్సిపల్ ఎస్. స్వరూప, వైస్ ప్రిన్సిపల్ స్వరూప, సీనియర్ ఉపాధ్యాయులు దశరథరాం, పరమేశ్వరి, స్వప్న, అపర్ణ, మంజుల తదితరులు పాల్గొన్నారు.





## రైతు సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేత

బెల్లంపల్లి, ప్రభాతవార్త :

రైతు సమస్యలపై ధాన్యం కొనుగోలు ధరణి పోర్టల్ రైతు రుణమాఫీలు



పోడు భూముల సమస్యలు తదితర అంశాలపై రైతుకు న్యాయం జరగాలని, రైతు లేనిదే రాజ్యం లేదని బెల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు సమస్యలపై బెల్లంపల్లి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాకం మల్లేష్, తొంగల మల్లేష్ ధర్ని సత్యనారాయణ, ముడిమడుగుల మహేందర్, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు కంకటి శ్రీనివాస్, పీసీసీ సభ్యులు చిలుముల శంకర్, డిసిసి సభ్యులు ముచ్చర్ల మల్లయ్య, రొడ్డ శ్యాం, ఆకాష్, కటకం సతీష్, తోట మధు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి నుండి వేమనపల్లికి ఆర్టీసీ బస్సు నడపాలి

### - భారత కమ్యూనిస్టు పార్టీ రేగుంట చంద్రశేఖర్

బెల్లంపల్లి, ప్రభాతవార్త :

బెల్లంపల్లి నుండి వేమనపల్లి మండలంకు ఆర్టీసీ బస్సు నడపాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆద్వర్యంలో మంచిర్యాల డిపో మేనేజర్‌కు బెల్లంపల్లి



నియోజకవర్గ ఇంచార్జి కామ్రేడ్ రేగుంట చంద్రశేఖర్ వినతి పత్రం అందజేయడం జరిగింది. మండలంలోని బస్సు సౌకర్యం లేక అక్కడి ప్రజలు నానా ఇబ్బందులకు గురి అవుతున్నారని, ప్రజలకు అనారోగ్యం కలిగినప్పుడు బస్సు సౌకర్యం లేక ప్రైవేటు వాహనంలో వెళ్ళడానికి డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మండలానికి వెంటనే బస్సు సౌకర్యాన్ని కల్పించాలని డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల దాసు, మండల కార్యదర్శి అందే పురుషోత్తం, దేవరబోయిన చిన్న శంకర్, అందే మహేష్ పాల్గొన్నారు.

# అవినీతి తిమింగలాలకు అడ్డుకట్ట వేసేందుకే ఈడీ, ఐటీ దాడులు





**మొదటి పేజీ తరువాయి...**

వేములవాడ పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని దివ్యాంగులకు వయోవృద్ధులకు పరికరాలను గురువారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ రెండు కోట్ల 33 లక్షల 47 వేల రూపాయల విలువ గల వీల్ చైర్లు, వినికిడి యంత్రాలతో సహా వివిధ ఉపకరణాలను అందజేశామని తెలిపారు. ఈ పథకం కింద కేవలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2032 మంది దివ్యాంగులు, వయోవృద్ధులకు ప్రయోజనం చేకూరింది అన్నారు. దాడుల విషయంలో రాజకీయ విమర్శలు చేసుకునే అవసరం లేదన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అక్రమంగా దోచుకునే వారి గుండెల్లో రైళ్ళు పరిగెత్తుతున్నాయని పేర్కొన్నారు. దోచుకున్న వారిపై దాడులు జరిగితే నిజాయితీని నిరూపించుకోవాలి కానీ అధికార పార్టీ తెరాస బిజెపిపై విమర్శలు చేయడం సబబు కాదన్నారు. స్వయం ప్రతిపత్తి గల సంస్థలకు ఫిర్యాదులు రావడంతో అవినీతికి పాల్పడే వారిపై దాడులు చేస్తే వాటిని బిజెపికి ముడి పెట్టడం దురదృష్టం అన్నారు. రాజకీయ పార్టీలకు దర్యాప్తు సంస్థలకు సంబంధం లేదన్నారు. రోడ్డు, భూముల సమస్యలు పరిష్కరిస్తానన్న కేసీఆర్ ఇప్పటివరకు గిరిజనులకు పట్టాలు ఇవ్వలేదన్నారు. వెంటనే గిరిజనులకు పట్టాలు అందించాలన్నారు. గిరిజనులు, అటవీ అధికారుల మధ్య గొడవ జరగడానికి ముఖ్యమంత్రి కారణమన్నారు. ఫారెస్ట్ అధికారి హత్యకు ముఖ్యమంత్రి బాధ్యుడు అన్నారు. కేసీఆర్ పరిపాలనను గాలికి వదిలేసాడని కేవలం కేంద్ర ప్రభుత్వం బిజెపి నాయకులపై విమర్శలు చేయడమే పరిపాటయింది అన్నారు. పోడు భూముల సమస్యను కూడా బిజెపిపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. లిక్కర్ కేసులో కేసీఆర్ ఎందుకు మౌనంగా ఉన్నాడనే దానిపై ప్రజలు ఆలోచించాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలోని మంత్రులు ఎమ్మెల్యేలు ఆయన కుటుంబం పూర్తిగా అవినీతికి పాల్పడుతున్నారని త్వరలోనే తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ రాష్ట్ర బిజెపి నాయకురాలు తుల ఉమ, వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, బిజెపి పట్టణ అధ్యక్షులు సంతోష్‌బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లాలోని బిజెపి నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోమట్స్ జపాన్ కంపెనీ ప్రతినిధులతో జిఎం సమావేశం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** జపాన్‌కు చెందిన కోమట్స్ కంపెనీ ప్రతినిధులతో సింగరేణి ఆర్జీ 2 జిఎం ఏరియా జిఎం ఎ.మనోహర్



గురువారం సమీక్ష నిర్వహించారు. వారు ముందుగా ఓసిపి 3 ప్రాజెక్టును సందర్శించి బేస్ వర్క్‌షాప్‌లో ఉన్న కోమట్స్ కంపెనీ హెచ్ఇఎంఎం యంత్రాల పని తీరును పరిశీలించారు. వాటి సామర్థ్యం, రక్షణ పరమైన ఇబ్బందులు తదితర అంశాలను చర్చించారు. యంత్రాలలో ఇండియన్ రోడ్ రవానా విధానానికి అనుగుణంగా క్యాబిన్ కుడి వైపు డ్రైవింగ్‌కు వీలు కలిగే విధంగా మార్పులు, ఆపరేటర్‌కు రక్షణ పరమైన ఏర్పాట్లపై కంపెనీ ప్రతినిధులకు ఏరియా జిఎం ఎ.మనోహర్ తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జపాన్ కంపెనీ ప్రతినిధులు యమునాకా, ఉచిమారు మసాటోషి, ఒగావాతోపాటు ఆర్జీ 2 ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, బేస్ వర్క్ షాప్ ఇన్‌ఛార్జి రామక్రిష్ణ, కోమట్స్ కంపెనీకి సంబంధించిన ప్రతినిధులు, ఇతర అధికారులున్నారు.

# నిరుపేద ప్రజల ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వమే రూ.5 లక్షలు ఇవ్వాలి

**- మంత్రి కేటిఆర్ ఈ ప్రాంతాన్ని సందర్శించి ప్రత్యేక చొరవ తీసుకోవాలి**

**- సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** నివేషణ స్థలం ఉండి, ఇండ్లు కట్టుకోలేని నిరుపేద ప్రజలకు ఇండ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వమే రూ.5 లక్షలు ఇవ్వాలని సిపిఐ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఇందిరమ్మ కాలనీ(టెక్స్‌టైల్ పార్కు)ను స్థానిక సిపిఐ జిల్లా నాయకులతో కలిసి, అసంపూర్తిగా మిగిలి ఉన్న ఇందిరమ్మ ఇండ్లను సందర్శించారు. ఈ సందర్భంగా చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ 2004 సంవత్సరంలో వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, నేను ఎమ్మెల్యేగా, సిపిఐ పక్ష నాయకుడిగా ఉన్న సమయంలో, పేదలకు ఉండడానికి ఇండ్లు లేక, వారు గుడిసెల్లో ఉంటూ తలదాచుకోవడానికి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందని, రాజ్యాంగంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేర్కొన్న ప్రకారం అందరికీ ఇండ్లు కట్టివ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెబితే, అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి పేదవారందరికీ ఇండ్లను ప్రభుత్వం తరపున నిర్మించారని అన్నారు. ఆ సమయంలోనే ఇందిరమ్మ ఇండ్లు, హౌసింగ్ కాలనీలు, రాజీవ్ గృహాలు ప్రారంభమయ్యాయని అన్నారు. కానీ ఇవాళ ఇక్కడ సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్కుకు సంబంధించి ఇందిరమ్మ ఇండ్లను చూస్తా ఉంటే చాలా బాధగా ఉందని, ఇక్కడున్న నిరుపేద ప్రజలను చూస్తుంటే ఉండడానికి ఇళ్లు, నిలువ నీడలేని పరిస్థితులు కళ్ళకు కట్టినట్లుగా కనబడుతున్నాయని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 నుండి కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం, అలాగే కేటిఆర్ సిరిసిల్ల ఎమ్మెల్యేగా కొనసాగుతూ, పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని ప్రభుత్వం ప్రకటించడం జరిగిందన్నారు. కానీ ఇక్కడ ఇందిరమ్మ కాలనీలోని ఇండ్లను చూస్తా ఉంటే ఇండ్లన్నీ కూడా శిథిలమయ్యే దుస్థితి ఏర్పడిందన్నారు. ఇక్కడ కొన్ని బేస్‌మెంట్ లెవెల్ వరకు, గోడల వరకు అయి అసంపూర్తిగా మిగిలి ఉన్నాయని, మంత్రి కేటిఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి ఈ ఇందిరమ్మ ఇండ్లను కేటిఆర్ ఒకసారి సందర్శించి, ఇక్కడ ఉన్నటువంటి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వమే నీళ్లు ఇస్తాం, డబుల్ బెడ్‌రూంలు ఇస్తాం,



రూ.3 లక్షలు ఇస్తామని చెబుతా ఉంది, కానీ సిమెంట్, సెంట్రింగ్ సలాక, లేబర్ ధరలు పెరిగినందు వల్ల ప్రభుత్వమే లబ్ధిదారులకు అసంపూర్తిగా ఉన్న తమ ఇండ్లను నిర్మించుకోవడానికి 5 లక్షలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ కాలనీలో ఉంటున్న ప్రజలకు డబుల్ బెడ్‌రూంలు కట్టించాల్సిన బాధ్యత కూడా కేటిఆర్‌పైన ఉందన్నారు. సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి ఇండ్లు కట్టించడానికి కేటిఆర్‌కు త్వరలోనే ఒక వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని, నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూంలు మంజూరయ్యేంత వరకు మీతోనే ఉంటూ చివరిదాకా పోరాడుతానని ఈ సందర్భంగా తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ అంటేనే అట్టడుగు వర్గాల పార్టీ అని, బడుగు బలహీన వర్గాల పార్టీ అని, రెక్కాడితే కానీ డొక్కాడని వాళ్ళ పార్టీ అని, కష్టజీవుల పార్టీ అన్నారు. అంబేద్కర్ చెప్పిన విధంగా పోరాడి మన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి ఎన్డీయే బిజెపి ప్రభుత్వం నిరుపేదల ఇండ్ల విషయం మీద ఆలోచించాలన్నారు. లబ్ధిదారుల యొక్క దరఖాస్తులన్నింటితో మంత్రి కేటిఆర్‌ను కలిసి, ఒక వినతిపత్రం సమర్పించి, మీకు ఇండ్లు వచ్చేంతవరకు కూడా కృషిచేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, సిపిఐ జిల్లా నాయకులు చాడ శ్రీధర్‌రెడ్డి, బోయిని అశోక్, పంతం రవి, సిపిఐ మండల నాయకులు మంచికట్ల రమేష్, ఒగ్గు గణేష్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెల 7న జగిత్యాలకు రానున్న

# రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్

**ప్రారంభోత్సవాలు, భహిరంగ సభలో పాల్గొననున్నారు**



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ డిసెంబర్ 7 జగిత్యాల జిల్లాకు రానున్నారు. కాగా డిసెంబర్ 5 నుండి 9 వ తేది వరకు మంచి రోజులు ఉండడంచేత ఈ సారి తప్పనిసరిగా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాగా ఈ సారైన జిల్లా కలెక్టర్ కార్యాలయసమాదాయ భవణాన్ని ప్రారంభించి, ధరూర్ క్యాంపులో ఏర్పాటుచేస్తున్న మెడికల్ కళాశాల నూతన భవణానికి శంకుస్థాపన చేయనున్నారు. అలాగే దరూర్ క్యాంపులో నూతనంగా నిర్మించిన జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం భారి భహిరంగా సభ లో పాల్గోని ప్రసంగించ నున్నారు. కాగా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గురువారం జగిత్యాలకు చేరుకోని గతంలోనే జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయ భవణ నిర్మాణనం పూర్తి కాగా సిఎం కేసిఆర్ ప్రారంభానికి వస్తున్న సందర్బంగా మల్లి నూతన భవణానికి తుది మెరుగులు దిద్దుతున్నారు. భవణం పక్కన గద్దెలు, కొన్ని నిర్మాణ పనులు ఉంటే వాటిని పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అదేశించారు.

# రోడ్డు మర్మత్తు పనులు త్వరగా ప్రారంభిస్తాము

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**పెగడపల్లి - ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం ఎల్లాపూర్ నుండి ల్యాగలమర్రి వరకు ఉన్న రోడ్డు గత కొద్ది నెలల క్రితం వర్షాలతో రొడ్డు తెగిపోవటంతో తెగిపోయిన రొడ్డును గురువారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరిశీలించారు. రోడ్డు మర్మత్తులు పనులు త్వరగా ప్రారంభించి పనులు పూర్తి చేస్తామన్నారు.

**కానిస్టేబుల్ కుటుంభానికి మంత్రి పరామర్శ...:** మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ రమణాచారి గత నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించాడు, రమణాచారి కుటుంభాన్ని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి కుటుంభానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోలి సురేంధర్ రెడ్డి, మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, ఇరుగురాల ఆనందం, కోరుకంటి రాజేశ్వర్ రావు, బండి వెంకన్న, సాయిని రవి, సురేంధర్ రావు, తిరుపతి నాయక్, రాజు అంనేయులు, రాజశేఖర్ గౌడ్, శ్రీనివాస్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# 2023 జనవరి 15లోగా డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి

**- రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా 2023 జనవరి 15లోగా డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్, హౌసింగ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మ, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశాన్ని నిర్వహించి రెండు పడక గదుల గృహ నిర్మాణం పురోగతి, లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్‌లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌తో కలిసి పాల్గొన్నారు. మౌళిక వసతుల కల్పన కోసం రూ.205 కోట్ల మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. 2583 కాలనీల్లో సిద్ధంగా ఉన్న 18వేల ఇండ్ల పంపిణీ ప్రక్రియ వెంటనే చేపట్టాలని సూచించారు. 18వేల కోట్ల ప్రాజెక్ట్‌లో ఇప్పటి వరకు దాదాపు 12వేల కోట్లు ఖర్చు చేశామని మంత్రి ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలిపారు. ఈ వీడియో సమావేశంలో పెద్దపల్లి ఆర్డీఓ డి.వెంకట మాధవ్ రావు, డిఆర్‌డిఓ శ్రీధర్, పంచాయతీ రాజ్ ఈఈ మునిరాజ్, డిఎఫ్ఓ శివయ్య, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సహాయకులు ప్రవీణ్ తదితరులున్నారు.